

నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం
8 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




- 'ఇంటూరి'కి జై కొడుతున్న కందుకూరు జనం
- ప్రజాసేవ కోసం ప్రజాక్షేత్రంలోకి నాగేశ్వరరావు దంపతులు
- కష్టాన్ని, శ్రమను చూసి అక్కున చేర్చుకుంటున్న ప్రజలు
- ఇంటూరి నాయకత్వంలో విజయవంతంగా పార్టీ కార్యక్రమాలు
- ప్రతి కుటుంబానికి నేనున్నానంటూ ఇంటూరి భరోసా
- నిజం గెలవాలితో రాష్ట్రస్థాయిలో గుర్తింపు
- కందుకూరును టిడిపికి కంచుకోటగా మార్చిన వైనం
- చిరు వ్యాపారులు, మహిళలు, దివ్యాంగులకు అండగా
- భర్త ఆశయాలకు శంఖారావం పూరించిన సౌజన్య
- ఎక్కని గడపలేదు.. పలకరించని వ్యక్తి లేడన్నట్టుగా ప్రచారం




# అక్కున చేర్చుకునేలా.. ఇంటూరి దంపతుల ప్రచారం



జనంబాట పట్టారు.. జన నీరాజనం పొందుతున్నారు.. ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. ప్రజల కష్టసుఖాలు తెలుకొంటూ ముందుకెళుతున్నారు. ఎక్కని గడపలేదు.. పలకరించని వ్యక్తిలేడు. అందరూ ఆప్యాయంగా ఆదరిస్తున్నారు. తమ ఇంటి బిడ్డలు వచ్చినట్లు ఆహ్వానిస్తున్నారు. అడుగడుగునా హారతులతో ఆశీర్వాదాలు అందిస్తున్నారు. ఎన్ని సమస్యలు వచ్చినా.. ఎవరు అడ్డువచ్చినా తమ గమ్యం కందుకూరు ప్రజలకు సేవ చేయడమే అని ఆ దంపతులు పడుతున్న కష్టాన్ని అక్కున చేర్చుకొని వారికి మద్దతు తెలుపుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మా మద్దతు మీకే అనే విధంగా ఆదరిస్తూ ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతుల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.



7 లో...

# వేసవిలో తాగునీటికి ఇబ్బంది రానివ్వొద్దు

## ప్రభుత్వ భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్

## ట్యాంకర్లతో నీటి సరఫరాకు రూ.2 కోట్లు మంజూరు: ఎంపి మాగుంట




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. గురువారం పాత జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్‌తో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. తాగునీరు, ప్రభుత్వ ప్రాధాన్య భవనాల నిర్మాణం, ఉపాధి హామీ పనులపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించారు.



కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నామన్నారు. ట్యాంకర్ల సరఫరాదారులకు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తున్నదని అన్నారు. యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజక వర్గాలకు సంబంధించి 2022 అక్టోబర్ వరకు ఆన్లైన్లో అప్లోడ్ చేసిన నీటి సరఫరా బిల్లులు రూ. 41.69 కోట్లను ఈనెల 5న ప్రభుత్వం చెల్లించినదన్నారు. మిగిలిన బిల్లులకు కూడా త్వరలోనే నిధులు విడుదలయ్యేలా చూస్తామన్నారు. ఏప్రిల్‌లో

మిగతా 3లో

# మహాశివరాత్రి, మహిళామ తల్లులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ, మహా శివరాత్రి శుభాకాంక్షలను మాజీమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవ రావు తెలిపారు. శివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శివ పరమాత్మ ఆశీస్సులు వుండాలని అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరురారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో పురోగతిని సాధించి తద్వారా కుటుంబం, సమాజంలో ఉన్నత స్థానాలలో వుండేందుకు కృషి చేయడంలో వారికి వారే సాటి అని, మహిళా సాధికారతతో దేశ అభివృద్ధికి, కుటుంబ అభివృద్ధికి చేయూతను అందిస్తున్న మహిళామ తల్లులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రటకనలో తెలిపారు.

# బాపట్లలో 457 కిలోల గంజాయి పట్టివేత



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని సెబ్ అధికారులు బైపాస్ రోడ్డు మీద తనిఖీ నిర్వహించి 17 బస్తాల్లో 457 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌ఓ నరసింహారావు మాట్లాడుతూ రాజమండ్రి నుంచి ఐచర్ లారీలో 17 బస్తాల గంజాయి సుమారుగా 457 కేజీలు గంజాయి తరలిస్తుండగా వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా గంజాయి పట్టుబడిందని పేర్కొన్నారు. ఈ గంజాయి తరలిస్తున్న ఐచర్ లారీలు, మారుతి షిఫ్ట్ కారుతో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు.




## వికలాంగుల హక్కుల చట్టం 2016ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి: ఆదిశేషు



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల మండలం జిల్లాల మూడి గ్రామంలోని వికలాంగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఈనెల 9న అమరావతి లో జరగనున్న వికలాంగుల మహాగర్జన కు హాజరుకావాలని దివ్యాంగులను కోరుతూ వారి డిమా ండ్స్ తెలిపారు. డిమాండ్స్ వివరాలు ఇలా ఉన్నా యి. 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి.వికలాంగుల 2016 హక్కుల చట్టం. పూర్తిస్థాయిలో అమలు చేయాలి. పెళ్ళి కానుక రెండు లక్షల రూపాయలు చదువుతో సంబంధం లేకుండా ఇవ్వాలి. కుటుంబానికి ఆరు సిలిండర్లు ఉచి తంగా ఇవ్వాలని.35 కేజీల అంత్యోదయ కార్డు ఇవ్వాలి. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పిట్ల శ్రీనివాసరెడ్డి, కగ్గ.రామా రావు,శ్రీనివాస రావు, సుబ్బా రావు, సుధాకర్. పనింద్ర, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## 485 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్ : నందమూరి తారకరామా రావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నిన్న 485 వ రోజు దాదాపు 320 మంది పేదలకు అన్న వితరణ చేశారు.

## మైక్ సెట్ బహూకరణ



నగరం, మేజర్‌న్యూస్ : స్థానిక మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.20 వేల రూపాయిల విలువగల మైక్ సెట్‌ను మాజీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి వి. రాంప్రసాద్ బహూకరించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎస్ఎంఎస్ చైర్మన్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు కె. బదరీనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని పాఠశాల అవసరం నిమిత్తం మైక్ సెట్‌ను అందజేసిన రాంప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## రెండు వరికుప్పలు దగ్ధం



నగరం, మేజర్‌న్యూస్ : ఈ ప్రాంతంలో ఏటా వరికుప్పలు దగ్ధం కావటంపట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపద్యంలో బుధవారం రాత్రి మండల పరిధిలోని ధూళిపూడిలో రెండు వరికుప్పలు దగ్ధమయ్యాయి. బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన వెలగపూడి ఉదయభాస్కర్‌కు చెందిన రెండు ఎకరాలు, గొరికపూడి సామేలుకు చెందిన రెండు ఎకరాల వరికుప్పలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఒక్కొక్కరికి సుమారు లక్ష రూపాయిలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు. బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వై ఎస్ ఆర్ చేయూత నగదు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, బాపట్ల శాసన సభ్యులు



బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతో ందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. వై ఎస్ ఆర్ చేయూత నాల్గొవ విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని అనకాపల్లి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో జిల్లాలోనూ స్పందన సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, శాసనసభ్యులు కోన రఘుపతి కలిసి జిల్లాలోని లబ్ధిదారులైన మహిళలకు చెక్కు రూపంలో నగదును పంపిణీ చేశారు. మహిళల సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన 88,055 మంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారన్నారు. ప్రతి ఏటా రూ.18, 750లు చొప్పున గడిచిన నాలుగేళ్లలో ఒక్కొక్కరు రూ.75000 నగదును పంపిణీ చేస్తుందన్నారు. నాల్గొవ విడత కింద జిల్లాకు రూ.165.10 కోట్లు వచ్చా యన్నారు. విశ్వసనీయతకు మారుపేరు లా రాష్ట్ర ప్రభుత్వం ముద్ర వేసుకుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దఎత్తున చేయూతనం దిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ పిడి సిహెచ్ కృష్ణ, డి ఆర్ డి ఏ అధికారులు సురేష్ పాల్గొన్నారు.

## చంద్రబాబు-పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపిన రజక సంఘ సభ్యులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రజక సామాజిక వర్గాన్ని రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు మండల రజక సంఘం అధ్యక్షులు పునుగుపాటి పున్నారావు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన భట్టిప్రోలులో ఏర్పాటుచేసిన రజక సంఘ సభలో పున్నారావు మాట్లాడుతూ గత ఐదవ తేదీన గుంటూరులో జరిగిన బీసీ భారీ బహిరంగ సభలో ఇరు పార్టీల నాయకులు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించటం అభినందనీయమన్నారు.సమాజంలో ప్రతి సందర్భంలో రజకులతో నిత్యం పని ఏర్పడుతుందని ముఖ్యంగా శుభకార్యాలతో మమేకమయ్యే రజకులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగే లా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ధూళిపూడి సాంబశివరావు, మునిపల్లి వెంకటేశ్వరరావు,పునుగుపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు అన్ని వనరులు సిద్ధం చేస్తున్న జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం సిద్ధం సభా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్. పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు గురించి, ట్రాఫిక్ డైవర్షన్ గురించి అధికారులకు పులు సూచనలు చేశారు.ఈనెల 10వ తేదీన ఆదివారం బాపట్ల జిల్లాలోని కొరిశపాడు మండలంలో జరగనున్న సిద్ధం బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ మార్చి 7 గురువారం నాడు స్వయంగా సంస్థలన్నీ, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. సభావేదిక, గ్యాలరీలలో భద్రత ఏర్పాట్లను గురించి, పార్కింగ్, వీఐపీ పార్కింగ్ ప్రదేశాలలో తీసుకోవలసిన చర్యల గురించి పోలీసు అధికారులకు తగు సూచనలు చేశారు. కమ్యూనికేషన్ ఎస్పీ రాజశ్రీ, చీరాల డిఎస్పి బి.ప్రసాద్, బాపట్ల డిఎస్పి సిహెచ్.మురళీకృష్ణ, క్రైమ్ విభాగం డిఎస్పి జగదీష్ నాయక్, ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్, కమ్యూనికేషన్ డిఎస్పి స్వామి బాబు, ఎస్బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీ ఈ సీ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమెన్ ఎంపవర్మెంట్ కమిటీ, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలోని అసోసియేట్ డైరెక్టర్ స్టూడెంట్ అఫైర్స్ రేవతి బాలకృష్ణ, గౌరవ అతిథులుగా వెల్ సెన్స్ కమ్యూనిటీలోని సీనియర్ ఫంక్షన్ న్యూట్రిషన్నులు అయినా కార్తీక్, పూజిత పాల్గొన్నారు. ఈ వేడుకలో రేవతి బాలకృష్ణ మాట్లాడుతూ ఇక్కిగాయి అనగా నేటి మహిళలు అన్ని రంగాలలోనూ ప్రముఖ పాత్ర వహించాలని ఆకాశమే హద్దుగా ప్రతి ప్రగతి పథంలో ముందుకు సాగాలని అన్నారు.గౌరవ అతిథులైన కార్తీక్, పూజిత మాట్లాడుతూ మహిళలు కెరియర్ మీద మాత్రమే కాక ఆరోగ్యం మరియు ఆహారం మీద కూడా దృష్టించాలని అన్నారు.రేపటి తరానికి నేటి మహిళలు కారణం కాబట్టి రేపటి భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే నేటి మహిళలు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులైన విజయవంతలైతే అది వారి కుటుంబానికి కాకుండా సమాజ శ్రేయస్సుకు దేశ ప్రగతికి దోహదపడు తుందని అన్నారు.వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీలు, ఉపాధ్యాయనీయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాలకు సర్వం సిద్ధం

**- ఈవో అశోక్ రెడ్డి**



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తిరణాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేశామన శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం ఈవో అశోక్ రెడ్డి అన్నారు. అమర్తులూరు మండలం గోవాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో అశోక్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజాము నుండే అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభిషేకాలు చేయించుకునేవారు ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లలో టికెట్లు తీసుకోవాలన్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా భారీ గేట్లు ను ఏర్పాటు చేస్తామన్నారు. పోలీసులకు వాలంటీర్లకు భక్తులు సహకరించాలని ఆయన కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రత్యేకమైన బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బైకులలకు సైకిల్ లకు ప్రత్యేక స్టాండ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఇబ్బందులు పడకుండా చలువ పందిళ్లు మంచి నీరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభలు ఏర్పాటు చేసుకునే భక్తులు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి ఈ సీ లో మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ శిక్షణా తరగతుల ముగింపు వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల ఇంజనీరింగ్ కాలేజిలో తేదీ 7 మార్చ్, 2024న అయిదు రోజుల ఇంజనీరింగ్ ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు మెషిన్ లెర్నింగ్ అండ్ ఐ. ఓ .టి అను అంశం పై నేటితో పూర్తి. ఈ కార్యక్రమమును హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఎల్రోనిక్స్ సంస్థ ఫిసి టెక్ కు చెందిన ప్రతినిధులు చే ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహించారు. వ్యసాయం, ఆరోగ్య మరియు వివిధ రంగాలలో మెషిన్ లెర్నింగ్ అండ్ ఐ.ఓ.టి ఆవశ్యకతను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా కళాశాల సెక్రటరీ మానం నాగేశ్వర రావు హాజరై, ఇంజనీరింగ్ ఉపాధ్యాయులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తెచ్చుకోవాలంటే ఇలాంటి కార్యశాలలకు హాజరవడం తప్పని సరి అని తెలిపారు.కళాశాల డీన్ అకాడెమిక్స్ ఆచార్య డా.సతీష్ మాట్లుడుతూ మెషిన్ లెర్నింగ్, ఇ.ఓ.టి అంశాలను ఇంజనీరింగ్ అప్లికేషన్ కి అనుసంధానం చేసి సత్ఫలితాలు పొందవచ్చునని తెలిపారు. విభాగాధిపతి ఆచార్య డా.చంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమమునకు యిరవై పైగా ఇంజనీరింగ్ కాలేజీల అధ్యాపకులు హాజరయ్యారని తెలిపారు. పరిశోధన, అభివృద్ధి డీన్ ఆచార్య డా. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధ్యాపకులు బోధన్ కాకుండా సమాజహితము కొరకు నూతన ప్రయోగాల పై దృష్టి సారించాలని కోరారు. డాక్టర్ సురేంద్ర కుమార్ ముఖ్య కార్యనిర్వాహణాధికారిగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

# సేవా దృక్పథంతోనే ఎన్ఎస్ఎస్ లక్ష్యం సాధ్యం




## రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఎన్ఎస్ఎస్ అధికారి డా. పి.అశోక్ రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ సేవా దృక్పథంతో పని చేసినప్పుడు మాత్రమే ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ లక్ష్యం నెరవేరుతుందని, ఇందుకోసం అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖకు చెందిన ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ డాక్టర్ పి.అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఏ.కే. యూ గుర్తింపు పొందిన అన్ని కళాశాలల ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్లకు స్థానిక సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన ఏకేయూ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మీట్ - 2024' సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కళాశాలలో కనీసం 100 మంది విద్యార్థులతో ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఏర్పాటు చేయడం ద్వారా న్యాక్ కమిటీలో కనీసం 100పాయింట్లు పొందే అవకాశం ఉందని అన్నారు. తాము విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఎన్.ఎస్.ఎస్. కార్యక్రమం ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలు వివరించారు. ప్రధానంగా సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగినప్పుడే ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ లక్ష్యం నెరవేరుతుందని ఇందుకోసం అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 38 యూనివర్సిటీలలో మొత్తం 2173 ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు పని చేస్తున్నాయని అన్నారు. అనంతరం ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూరిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరి బాబు, ఏకేయూ ఉప కులపతి ప్రొఫెసర్ అంజిరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ముఖ్య అతిథి డాక్టర్ పి. అశోక్ రెడ్డి, ఏకేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ మండే హర్షప్రీతం దేవ్ కుమార్ లను ఏ.కే.యూ.ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయంకు చెందిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పలు కళాశాలలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో మంత్రి మేరుగ



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి మంత్రి మేరుగ నాగార్జున శంకు స్థాపన చేశారు. నాగులుప్పలపాడు తిమ్మన పాలెం రహదారి నుండి కొత్తకోట గ్రామానికి 15 లక్షలతో నిర్మించనున్న 465 మీటర్ల బీటీ రోడ్డుకు మంత్రి మేరుగ నాగార్జున గురువారం శంకుస్థాపన చేశారు. అమ్మనబ్రోలు ముస్లిం కాలనీ, వినోద్ రాయుని పాలెం లో మండల పరిషత్తు నిధులు పది లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు మంత్రి నాగార్జున కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు .వినోదరాయునిపాలెంలో సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైకాపా జెండాను మంత్రి ఆవిష్కరించారు. అమనబ్రోలు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి మేరుగ నాగార్జున పాల్గొన్నారు. నాడు నేడు పథకం కింద సీఎం జగనన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.కనపర్తి పంచాయతీ పరిధిలోని చిన్నంగారి పట్టపు పాలెం గ్రామస్తులతో మంత్రి మేరుగ నాగార్జున పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కనపర్తి పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, ఏఎంసీ చైర్మన్ మారేళ్ళ బంగారు బాబు ఎంపీపీ నలమలపు అంజమ్మ సర్పంచ్ చిన్నం సుజాత, నాయకులు నలమలపు కృష్ణారెడ్డి,కంచర్ల సుధాకర్ , పోలవరపు శ్రీమన్నారాయణ, పోలినేనికోటేశ్వరావు, పులిచెర్ల పరంధామిరెడ్డి, చిన్న సురేష్ ఇమ్మిశెట్టి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బాలినేని



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళందరికి శుభాకాంక్షలు మాజీ మంత్రి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అని అటువంటి మహిళామూర్తులను గౌరవించిన రాజ్యం సుభీష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మహిళా సాధికారత దిశగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారాని తెలిపారు. అదేవిధంగా డ్వాక్రా గ్రూపుల ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు చేయుత నందించారని పేర్కొన్నారు. అందరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులు సబ్జెక్టుతో పాటు నైపుణ్యం కలిగి ఉండాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: విద్యా ర్థులు విషయ పరిజ్ఞానంతో పాటు ఏదో ఒక దానిలో నైపు ణ్యం కలిగి ఉండాలని జిసిడిఓ ప్రమోద తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వోకేషనల్ ట్రైనర్స్ పనితీరును, రికార్డులను పరిశీలించారు. వారికి తగిన సూచనలు సలహాలు అందించారు. ఒకేషనల్ ట్రైనర్ యొక్క విధి విధానాలను వివరిస్తూ విద్యార్థులు పాఠశాలలో సబ్జెక్ట్ తో పాటు ఏదో ఒక నైపుణ్యంలో శిక్షణ పొందాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం కంప్యూటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తగిన విధంగా వీరు పాఠశాలలో పనిచేయా లని సూచించారు. కంప్యూటర్లో వాడకం సక్రమంగా లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయు రాలు ఎం. శ్రీదేవి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10న వైపాలెంలో భారత చైతన్య యువజన పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి: మిరియం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 10వ తేదీ ఆదివారం ఎర్రగొండపాలెం నందు సాయంత్రం మూడు గంటలకు భారత చైతన్య యువజన పార్టీ భారీ బహిరంగ సభ జరుగుతుందని బీసీవై పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ బహిరంగ సభకు బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

## ఫోటోగ్రాఫర్ సాయి హత్యా నిందితులను కఠినంగా శిక్షించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: విశాఖజిల్లా మధురవాడ గ్రామానికి చెందిన సాయి అనే ఫోటోగ్రాఫర్‌ను ప్రోగ్రాం పేరుతో తీసుకువెళ్లి అతి కిరాతకంగా చంపిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఒంగోలులో ఫోటోగ్రాఫర్లు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, అనుబంధ వృత్తుల వారందరి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. విశాఖ జిల్లా మధురవాడ గ్రామానికి చెందిన సాయి అనే ఫోటోగ్రాఫర్‌ను ప్రోగ్రాం పేరుతో తీసుకువెళ్లి అతి కిరాతకంగా చంపిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఫోటోగ్రాఫర్లు ర్యాలీ నిర్వహించి డిమాండ్ చేశారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఫోటోగ్రాఫర్లకు భద్రత కలిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఇడపలపాటి హేమంత్ కుమార్, ఒంగోలు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్ బ్రహ్మ రెడ్డి, సెక్రెటరీ సురేష్, ఒంగోలు సీనియర్ ఫోటోగ్రాఫర్ రేఖ స్టూడియో లక్ష్మయ్య, కత్తి ప్రసాద్, కగ్గా దేవా, శ్రీదేవి స్టూడియో నాగేశ్వరావు, హెచ్‌వీఎస్ స్టూడియో వెస్పా , వేల్చూరి కామేష్ ప్రకాశం జిల్లా అన్ని మండలాల ఫోటోగ్రఫీ నాయకులు, ఒంగోలు, పరిసర ప్రాంతాల్లోని ఫోటోగ్రఫీ సోదరులు, ఫోటోగ్రఫీ అనుబంధ వృత్తుల వారందరూ దాదాపు 100 మంది ఫోటోగ్రాఫర్లు ఒంగోలు కలెక్టరేట్ వద్ద గల మదర్ తెరిసా విగ్రహం వద్ద కొవ్వొత్తులతో పుష్పాలతో పోతిన సాయికుమార్‌కి ఘనంగా నివాళులర్పించారు.

## వేసవిలో తాగునీటికి ఇబ్బంది రానివ్వొద్దు

**మొదటి పేజీ తరువాయి** తాగునీటి అవసరాలపై ఈ నెలాఖరులోగా వాటర్ ఆడిట్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో మనిషికి రోజుకి 40 లీటర్ల నీటి సరఫరా ఉండేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఆర్.డబ్ల్యు.ఎస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ల నిర్మాణాలలో పెండింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన వాటిని ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభోత్సవం చేయించి సంబంధిత శాఖలకు ఆ భవనాలను సత్వరమే అప్పగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధిహామి పథకానికి సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 1.44 కోట్ల పని దినాలు కల్పించేలా చర్యలు, సమగ్ర పర్యవేక్షణ ఉండాలని ఆయన ఆదేశించారు.

**నీటి సరఫరా ట్యాంకర్లకు రూ.2 కోట్లు మంజూరు: మాగుంట**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి ప్రాంతాలలో నీటి సరఫరా ట్యాంకర్ల కోసం రూ.2 కోట్లను తన ఎంపి ల్యాడ్స్ నిధుల నుండి ఇచ్చానన్నారు. అవకాశముంటే రెండు, మూడు రోజులలో ఆ ట్యాంకర్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను కోరారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు



త్వరగా, విస్తృతంగా అందేలా చూడాలని అధికారులను కోరారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని కనిగిరి మండలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని జడ్.పి.టి.సి. సభ్యులు ఎం.కస్తూరిరెడ్డి కోరారు. చీమకుర్తి మండలంలోని నాలుగు గ్రామాలకు రామతీర్థం నుండి నీటిని సరఫరా చేయడానికి పైప్ లైన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక జడ్.పి.టి.సి. వేమా శ్రీనివాసరావు కోరారు. హెచ్.ఎం.పాడుకు సాగర్ నీటిని సరఫరా చేసే పైప్ లైన్లు తరచూ దెబ్బతింటున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ఎం.పి.పి గాయం సావిత్రి కోరారు. కురిచేడులోనూ ఇదే సమస్య ఉన్నదని, పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఎం.పి.పి. శ్రీమతి.బి. కోటేశ్వరమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, జడ్.పి.సి.ఈ.ఓ. జాలిరెడ్డి, బాపట్ల డి.ఆర్.ఓ. సి.హెచ్. సత్యబాబు, మాజీ ఎం.ఎల్.ఏ. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం )లపై అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని చదలవాడ, మద్దిరాలపాడు ,చేకూరపాడు గ్రామాల్లోని పలు పోలింగ్ కేంద్రాలలో సెక్టార్ 25 అధికారి తిరుమల శెట్టి రవి, ఎస్‌పిఓ కిషోర్ బాబు ఈవీఎం మిషన్ల ద్వారా ఓటు హక్కు ఉపయోగించుకునే విధానంపై ఆయా గ్రామాల్లోని ఓటర్లకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.

**CHANGE OF NAME**

IN PASSPORTI, YARRA ADEMMA (Old Name), W/o. KOTI SWAMULU, resident of D.No: 0-654, GOPALAPURAM, GOPALAPURAM, ADDANKI, BAPATLA DISTRICT - 523201, A.P. I have changed my name as YERRA ADILAKSHMI (New Name), W/o. KOTI SWAMULU, Hereafter my name is known as YERRA ADILAKSHMI (New Name), W/o. KOTI SWAMULU.

## అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: అక్రమంగా విద్యుత్ ను విని యోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విజిలెన్స్ అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి అన్నారు. గురువారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ ఆకస్మిక తనిఖీ లో భాగంగా చెరుకుపల్లి మండలం పర్యటించామన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 45 బ్యాచ్లు గా విడిపోయి లోడు తక్కువ సర్వీసులు తీసుకుని ఎక్కువ వినియోగించే వారిని 103 మందిని గుర్తించా మన్నారు. వీరి వద్దనుండి ఐదు లక్షల 50 వేల రూపా యలు అపరాధ రుసుమును వసూలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ జి. ఆంజనేయులు డిప్యూటీ ఇంజ నీర్ శ్రీనివాసరావు ఏ ఈ ఎస్ కే భాష పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి యుక్తులు పురుషులకు తీసిపోవు



బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళలు స్వశక్తితో నైపుణ్యాభి వృద్ధి తో తమ ప్రతిభను వెలికితీస్తేనే నిజమైన సమానత సాధించినట్లౌతుందని, స్త్రీ శక్తి యుక్తులు పురుషులకు తీసిపోనని డాక్టర్ జాగర్లమూడి లక్ష్మీ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి భవన్ నందు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వశక్తి-మహిళ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి స్ఫూర్తి ని అందిం చారు. 16 మంది వివిధ రంగాల్లో వ్యాపార వేత్తలు గా మ న్ననలందు కుంటున్న మహిళా వ్యాపారవేత్తలను ఘన ంగా సత్కరించారు. సభను రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నారా యణ భట్టు నిర్వహించి సాంఘిక అసమానతలు దాటు కుని ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన మహి ళలను గుర్తించి గౌరవించు కుంటే మరి కొందరికి మార్గ దర్శకు లవుతారని ఆ లక్ష్యం మే కార్యక్రమ ఉద్దేశం మని తెలి పారు. జిల్లా కార్యదర్శి యుండి సాదిక్, మహిళా క్రాం తి పథం ఏ పి యం . దగ్గుపాటి.సురేష్ , గోపీ కృష్ణ పాల్గొన గా మహిళా గ్రూప్ సభ్యులు డా. లక్ష్మి ని సత్కరించారు.

## భక్తులకు దైవ దర్శనం ప్రశాంతంగా జరగాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: సుదూర ప్రాంతాల నుంచి శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆరో పల్లి తిరునాళ్లకు విచ్చేస్తున్న భక్తుల కు ప్రశాంతమైన వాతావరణంలో దైవ దర్శనం జరిపిం చాలని దేవదయ శాఖ డిప్యూటీ కమిషనర్ బొంతు మహేశ్వర్ రెడ్డి అధికారులకు సూచించారు బుధవారం రేపల్లె మండలం అరవపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడుతూ రైతులు పండుగ చెప్పుకునే అరవపల్లి తిరుణాలలో పశువులను అధిక సంఖ్యలో తీసుకు వస్తారని అవి భయపడకుండా రైతులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు అదేవిధంగా మహిళా భక్తులకు దర్శన సమయంలో ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారికి ప్రత్యేకమైన లైన్ ఏర్పాటు చేసినట్లు డిసి తెలిపారు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలతో దైవ దర్శనం చేసుకొని సుఖ సంతోషాలతో గృహాలకు చేరుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్ర మంలో పరిపాలన అధికారి శ్రీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆడపడుచుల ముఖంలో ఆనందం చూసేందుకే పథకాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆడపడుచులను ఆదుకునేందుకు వీలుగా జగనన్న చేయూత పథకానికి శ్రీకారం చుట్టారని వైఎస్సార్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. పట్టణంలోని సీతారామ యోగిని కళ్యాణ మండపంలో గురు వారం చేయూత చెక్కుల పంపిణీ కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడు తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళల జీవితాల్లో వెలుగులు నింపడానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభు త్వం పని చేస్తుందని అన్నారు. మండల, పట్టణ పరిధిలో మహిళలకు లక్షలు రూపాయల చేయూత నిధులు విడు దలయ్యాయని తెలిపారు. పేద మహి ళలంతా ఉన్నతంగా ఎదగడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో అవకాశాలను కల్పి స్తున్నారని చెప్పారు. సమాజంలో ధైర్య ంగా జీవించడానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని వివరించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ము ఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అహ ర్నిశలు కష్టపడుతున్నారని చెప్పారు. మహిళల కోసం అమలుచేస్తున్న సం క్షేమ పథకాల ద్వారా రాష్ట్ర చరిత్రలో జగన్ మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి పోతారన్నారు. కుల, మత భేదాలు లేకు ండా అర్హులైన లబ్దిదారులందరికి పథ కాలను అందిస్తున్నారన్నారు. మహి ళా సాధికారత ధ్యేయంగా పనిచేస్తు న్నారని మహిళలు ఆర్థికంగా సామాజి కంగా బలంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించబట్టే మహిళల కు పెద్ద ఎత్తున మేలు చేసే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని అన్నారు. 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయ స్సు గల మహిళల అభ్యు న్నతి కోసం సొంత కుటుంబ సభ్యుని వలె సంవత్స రానికి 18,750 రూపా యలు అందిస్తు న్నారని, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడటానికి వారి స్వయం ఉపాధి కొరకు పాటుపడుతు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూను గుంట్ల కాశీ విశ్వనాథ్ గుప్తా, మెడికొండ సుధాకర్ చంద్ర హసన్, మండల పరిషత్ అభివృ ద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి,ఈ. ఓ.పి.ఆ ర్.డి. మల్లిఖార్జున రావు, ఏ.పి.ఎం. త్యాగరాజు, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సర్పం చులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యవంతులు కావాలి: ఎంపీడీవో శేషగిరిరావు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఆర్థిక,రాజ కీయ, సామాజిక రంగాల్లో మహిళలందరూ చైతన్యవంతులు కావా లని ఎంపీడీవో శేషగిరిరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక రోశయ్య సమావేశ హాలులో మహిళలతో ప్రత్యేక కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు.మండల పరిషత్ కార్యాలయ సూప రెండెన్టెంట్ అనురాధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోనూ స్త్రీ పాత్ర ప్రధానమైనదని,ఆమె ద్వారానే ఆర్థిక స్థితిగతులు ఆధారపడి ఉంటాయని,సాంప్రదాయాల విలువలను కూడా కాపాడడం జరుగుతుందన్నారు.పిల్లలను అభివృద్ధి బాటలో నడిపించే శక్తి కూడా మహిళలకే ఉంటుందన్నారు. జడ్పీటిసి గాజుల హేమలత మాట్లాడుతూ మహిళా చట్టాలను సక్రమంగా అమలుపరిస్తే మహిళలు మరింతగా అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందగలుగుతారని అన్నారు.మరి ముఖ్యంగా బాల్య వివాహ లను రూపుమాపి ఆడపిల్లలను ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడానికి తల్లులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించా రు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సభలో జడ్పి టిసి హే మలతను శాలువాలతో,పూలమాలలతో సత్కరించా రు. కార్యక్రమంలో రెండు సెక్టార్లకు చెందిన అంగన్వాడీ సూ పర్వై జర్లు సచివాలయాలు మండల పరిషత్ కార్యాల యం పం చాయతీ శాఖ,మండల సమైక్య, అంగన్వాడి తదితర శాఖలో పనిచేసే ఉద్యోగులను ఈ సందర్భంగా సత్కరించారు.

## నీటి ఎద్దడి నివారణకు సహకరించండి: గుంటక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాబోయే వేసవి లో వెలిగండ్ల మండలంలో నీటి ఎద్దడి నివారించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయడం ద్వారా మండలా నికి సహకారం అందించాలని జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి కోరారు. గురువారం ఒంగో లులో జరిగిన జిల్లా సర్వసభ్య సమావే శంలో జడ్పిటిసి సభ్యులు గుంటక తిరు పతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిగండ్ల మండలం బెట్ట ప్రాంతమని వేసవిలో నీటి ఎద్దడి అధికంగా ఉంటుం దని అన్నారు. మండలంలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామాల్లో బోర్లు వేయాలని బోర్లలో నీటి లభ్యత లేని గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరా రు. అలాగే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మా ణానికి అవసరమైన అనుమతులు ఇవ్వ డంతో పాటు నిధులు మంజూరు చేయా లని కోరారు. సర్వసభ్య సమావే శంలో జడ్పిటిసి చేసిన ప్రతిపాదనలకు జిల్లా యంత్రాంగం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి జడ్పిటిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెయింట్ జోసెఫ్‌లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు సెయింట్ జోసెఫ్ పాఠశాల నందు కరస్పాండెంట్ కె.వి.ఎస్ వర్గీస్ అధ్యక్షతన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖాధికారులు ఏ.వి.వి ప్రసాద్ రావు, పి.రమణయ్యలు పాల్గొన్నారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులు ఇతర నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థుల మేధా సంపత్తికి విద్యార్థుల తల్లిదండ్రులు ముగ్ధులైనారు. ప్రాజెక్టు లను దర్శించి తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను కొనియా డారు. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ కతను వెలికి తీసి వారి ప్రతిభకు పదును పెట్టడానికి ఈ ప్రదర్శన ఎంతగానో తోడ్పడుతుందని, ఇలాంటి కార్యక్ర మాల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యం, ఆలోచన జ్ఞానం, శక్తి సామర్థ్యాలు పెంపొందు తాయని తెలిపారు. విద్యార్థులు నిరంతరం సైన్స్ పై ఆసక్తి అవగాహన కలిగి ఉంటే ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎదుగుతారన్నారు. విద్యా ర్థులు మంచి నమూనాలు తయారు చేశారని,వీటిని చూసి నట్లయితే శాస్త్ర భావనలు అవగాహన కలిగి ఉంటారని తెలిపారు. కరస్పాండెంట్ వర్గీస్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి మా పాఠశాల ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.వి.ఎస్ షీనా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి అధికారం శాశ్వతం కాదు అని తెలుసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం శాశ్వతం అని కలలు కంటూ జనసేన నాయకులు బెదిరించే ధోరణి మానుకోవాలని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ హితవు పలికారు బుధవారం మంగళగిరి జనసేన పార్టీ సమీప ంలోని అపార్ట్మెంట్లో పోలీసులు సోదా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురి చేసేందుకు పోలీసులను అడ్డు పెట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. అధికార పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రతిపక్షాలను ఎదుర్కొనలేక పోలీసులతో విచ్చలవిడితనానికి పాల్ప డుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి అరాచక శక్తులుగా వ్యవహరిస్తూ టిడిపి, జనసేన కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని చూడటం అవివేకం అన్నారు. అన్నింటికీ తెగించి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని టిడిపి జనసేన సైనికులు వైసీపీ అరాచక పాలనపై యుద్ధం చేసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. అధికారం శాశ్వతం కాదని రేపు అధికారం పోతే మీ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. 2014 టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం సమయంలో పాదయాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజల మన్ననలు పొందారని, ఈ రోజు రాక్షసపాలన సాగిస్తూ దుర్మార్గంగా వ్యవహరి స్తుటం ప్రజల్లో తీవ్ర చర్చనియాంశంగా మారిందని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలకు వెళ్లాలి తప్ప అప్రచార స్వామిగా పద్ధతుల్లో ప్రతిపక్ష పార్టీలను బెదిరింపులకు గురి చేసి వెళ్లాలనుకోవడ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పోలీసు రాజ్యం ఎంతో కాలం సాగదని టిడిపి జనసేన ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. రాక్షస పాలనను అంతమొందించేందుకు రాష్ట్రంలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిడిపి జనసేన కార్యాలయాలపై కార్యకర్తలపై దాడులకు పాల్పడటం చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. అవినీతి అక్రమ మార్గనవాలలో సంపాదించి వ్యవస్థలను తన చేతిలో నికి తీసుకొని విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న వైసిపి పాలన ను తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. త్వరలో వైసిపి పాలనకు చమర గీతం పాడి టిడిపి జనసేన ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన విశ్వహిందూ పరిషత్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం నాలుగో వార్డు రైలుపేట లోని శ్రీ రామ మందిరంలో విశ్వ హిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో శ్రీ రామ నామ సంకీర్తన, రామారక్షాస్తోత్రం పారాయణ తదుపరి మహిళలకు రజని పండు తాంబూలం వితరణ చేశారు. తదుపరి ఆలయ కమిటీ వారికీ అయోధ్య రామయ్య తండ్రి చిత్ర పటము రజని అందించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు సింగరావు, గృహలక్ష్మి, లలిత, కళ,కిరణ్మయి, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొల్లూరు లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపీడీవో లక్ష్మీకుమారి అధ్యక్షత వహించారు,పలువురు మహిళా దినోత్సవ వేడుకల గురించి కొనియాడారు అనంతరం ఎంపీపీ కమ్మెలనాంచారమ్మ, గ్రామ సర్పంచ్ సభావాత్ విజయ,వేమూరుమార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీష, సిడిపిఓ విజయలక్ష్మి, ఎంపీటీసీ మహిళా సభ్యులు, సచివాలయాల ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, తదితరులు మహిళలను ఘనంగా సన్మానించారు.

## జనసేన సిబ్బంది మీద అర్ధరాత్రి దాడి,జగన్ కుట్ర లో భాగమే: వేల్పూరి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జనసేన సిబ్బంది నివాసం ఉంటున్న ఇళ్ళ మీద అర్ధరాత్రి పోలీసులు దాడికి పాల్ప డిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ డైరక్షన్ వల్లే పోలీసులు గొడ్డలి పార్టీకి గూండాలు గా పనిచేయడం సిగ్గుచేటన్నారు.గుంటూరు జిల్లా ఎస్.పి.మ రియు ఇతర అధికారులు ను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. పులి లాంటి పవన్ కళ్యాణ్ మీద పిల్లి లాంటి జగన్ కుట్రలు చేయటం రాష్ట్ర ప్రజలు గమనిం చారని శ్రీనివాసరావు పేర్కొన్నారు.పోలీసులు లైసెన్సు గూండాలు గా మారడం పోలీసు వ్యవస్థ కు అవమానమని,రానున్న పవన్ కళ్యాణ్,చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో ప్రస్తుత అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు: పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: మహాశి వరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా మండల ప్రజలకు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలిపారు. నేడు జరుగు శివరాత్రి పండుగ పర్వదినాన్ని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. వారు చేసే ఉపవాస దీక్షలతో సుఖ సంతోషాల తో ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అఖండ మెజారిటీతో గెలవాలని మహా శివుని మనసారా వేడుకుంటున్నానని పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు.

# అరాచక పాలనను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధపడాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనను తుదముట్టించేం దుకు టిడిపి జనసేన కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొడటానికి సిద్ధంగా ఉన్నా రని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) అన్నారు. బుధ వారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం భాగంగా ఇప్పుడు పం చాయతీ లో ప్రతి గృహాన్ని సందర్శించ వారికి జనసేన తెలుగు దేశం మినీ మేని ఫెస్టోను అందజేశారు ఈ సందర్భంగా జిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పి చరమగీతం పాడాలన్నారు. సైకో పాలల్లో రాష్ట్రం 30 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిందన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం రానున్న 40 రోజులు పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని చెప్పారు. యువతకు, మహిళలకు అద్భుతమైన పథకాల ద్వారా చేయూతను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసెన పార్టీ బలపర్చిన స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి ఆయన ద్వారా అభివృద్ధి కి పునాదులు వేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, కూటమి సైనికులు నిరంతరం ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని తెలుగుదేశం పార్టీ నినాదమని అందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. నియోజకవర్గ డెల్టా టైగర్ అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మురళీధర్ రావు, తాత ఏడుకొండలు, కేసన రామకృష్ణ, దామె ర్ల రాజారావు, యలవర్తి లక్ష్మి, రేపల్లె రామాంజనేయులు, కమతం శివ, యారగళ్ల శ్రీనివాసరావు, గొట్టిపాటి మహేష్, లక్ష్మాజీ, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా ఔషధాలు పంపిణీ : ఏలూరి రామచంద్రారెడ్డి




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నల్లమల అటవీ ప్రాంతం నుండి శ్రీశైలం వెళ్ళు భక్తుల సౌకర్యం ఎస్ఆర్ సి లాబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఉచితంగా మెడిసిన్‌ను పంపిణీ చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ ఆధ్వర్యంలో నల్లమల అటవీ ప్రాంతంలో బుధవారం ఉచిత వైద్య సేవా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పెద్ద ఎత్తున మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా అనంతపురం ఇస్కాన్ సంస్థ చైర్మన్ దామోదర్ గౌరంగ దాస్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి సహకరించాలని అడిగిన వెంటనే స్పందించి శానిటైజేషన్, మందులను ఉచితంగా అందించిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల సందర్భంగా రాయలసీమ అలాగే కర్ణాటక రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున భక్తులు రోడ్డు మార్గం ద్వారా ఆత్మకూరు ప్రాంతంలోని వెంకటాపురం వరకు వచ్చి అక్కడనుండి నల్లమల అటవీ ప్రాంతంలో కాలినడకన ప్రయాణించి శ్రీశైలం చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా మార్గమధ్యంలో భక్తులకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సేవా దృక్పథంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని అన్నారు. ఎస్ఆర్సి లాబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం సేవా దృక్పథంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో తాను భాగస్వామి కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఇస్కాన్ మేనేజర్ అమల నిమయి దాస్, ఎస్ఆర్సీ లాబొరేటరీస్ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులో మహిళ న్యాయవాది లావణ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ,గిద్దలూరు వారు ప్యానల్ న్యాయవాధులచే ఐసిడిఎస్ ఆఫీస్,గిద్దలూరు నందు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది పి.లావణ్య మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు నడవవలెనని, ఏమైనా న్యాయ పరమైన సమస్యలు ఉంటే ఉచితంగా న్యాయవాదిని నియమించుకోవచ్చని, అలాగే స్త్రీలకు సంబంధించిన ప్రత్యేక చట్టాల గురించి తెలియజేశారు. సీడీపీఓ ఎం.జ్యోతి ప్యానల్ న్యాయవాదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులుసి. హెచ్.పోలయ్య,ఎం.పిచ్చయ్య యాదవ్,రైడర్ బాబు, సిడిపిఓ ఎం.జ్యోతి, సూపర్ వైజర్ ఎం.వసంత, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు. ఈనెల 16న జాతీయ లోక్ అదాలత్, గిద్దలూరు కోర్ట్ నందు జరుగునని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ తెలియజేశారు.

## మౌజన్ ఇమామ్ల గౌరవ వేతనాలు అందించాలని సబ్ కలెక్టర్‌కు వినతి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మసీదులలో పనిచేసే మౌజన్, ఇమామ్లు గౌరవ వేతనమును ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని స్థానిక మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతి పత్రాన్ని ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ నాయకులు అందచేశారు. ఈ సందర్భంగా ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మసీదులలో పనిచేసే ఇమాం,మౌజన్ లకు గౌరవ వేతనం క్రింద ప్రభుత్వం 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగినది. కానీ గత 7 నెలల నుంచి ప్రభుత్వం ఆ నిధులు విడుదల చేయలేదని, దాని వలన మసీదులలో పనిచేసే ఇమాం, మౌజన్లకు గౌరవ వేతనం అందించడం కష్టతరంగా మారిందని, అలానే గత ప్రభుత్వం మసీదుల మరమ్మత్తులు, పెయింటింగ్ ఖర్చులకు సంవత్సరానికి 25 వేల రూపాయలు మంజూరు చేసేది, కానీ ఈ ప్రభుత్వం ఒక్కసారి కూడా ఆ నిధులు కేటాయించలేదని, ప్రభుత్వం వెంటనే మౌజన్ ఇమామ్లు వేతనము, మసీదుల మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించవలసినదిగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అల్లాబకష్, ఉపాధ్యక్షులు షేక్ యాసిన్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ ఇమ్రాన్, ట్రెజరర్ షేక్ ఇమ్రాన్, దర్శి ఇంచార్జ్ అబ్దుల్ వహాబ్, పట్టణ అధ్యక్షులు పఠాన్ కరీముల్లా, ఎస్.డి.పి.ఐ నాయకులు పాల్గొన్నారు.

## కె ఎస్ కే కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేం ద్రమైన భట్టిప్రో లలోని కె ఎస్ కే మహి ళా జూనియర్ కళాశాలలో సిఐ టియు, యుటిఎఫ్ ఎస్ఎఫ్ఐ ఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకలు గురువారం అత్యంత వేడుకగా జరిగాయి. ఈ కార్యక్రమానికి భట్టిప్రోలు మండల సిఐటియు అధ్యక్షురాలు రమాదేవి, యుటిఎఫ్ మహిళా విభాగ నాయకురాలు కృష్ణప్రియ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మహిళా సంఘం రాష్ట్ర నాయ కురాలు కె పద్మ పాల్గొన్నారు. సభనుద్దే శించి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ఎదగాలని నేటికీ మహిళ లపై అన్యాయంగా ప్రతి 3 నిమిషాలకు ఒక దాడి జరుగుతుందన్నారు. సమా జంలో విషసంస్కృతి విజృంభిం చిం దని సమాన హక్కుల కోసం సాధించుకున్న హక్కులు చట్టాలను నిలబె ట్టుకుంటుకునేందుకు అందరూ ఉద్యమించాలన్నారు. మణిపూర్ లాం టి ఘటనలు జరగకుండా మహిళల ంతా ఏకమై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. భట్టిప్రోలు జడ్పి టిసి ఉదయభాస్కరిబాలాజీ, గ్రామ సర్పంచ్ దారా రవికీరణ్మయిచ న్నయ్యలు మాట్లాడుతూ సమాజంలో ఆడపి ల్లలు చదువుకోవాలని,అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆరోజే సమాజంలో మార్పు కనపడుతుందని తల్లిని పూజి ంచు ,భార్యను ప్రేమించు, చెల్లిని దీవించు ముఖ్యంగా మహిళల ను గౌరవించు అని తెలిపారు. అనంతరం మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులైన భట్టిప్రోలు మండలం జడ్పి టిసి ఉదయ భాస్కరి,సర్పంచ్ రవికిరణ్మయి, వెల్లటూరు ప్రజా వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామలక్ష్మి, భట్టిప్రోలు,పల్లెకోన అంగన్వాడి సూపర్వైజర్స్ జేవి రమ ణమ్మ, ఫజురునిసా,కే ఎస్ కే మహిళా జూని యర్ కళా శాల ప్రిన్సిపల్ స్వర్ణలత, వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం అరుణ్ కుమారి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్,సిఐటియు భట్టిప్రోలు మండల కార్యదర్శి సుధాకర్,ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి.మనోజ్ కుమార్, చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ,కౌలు రైతు సంఘం నాయకులు గోళ్ళ నాగరాజు,యూటీఎఫ్ భట్టిప్రోలు మండల కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్వాడీ,ఆశ,పంచాయతీ వర్కర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సూపర్ సిక్స్ పథకాలలో ఇంటింటికి వెళ్లి వివరించాలి
- అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలం లోని ఈర్లకొండలోని కిశోర్ గ్రానైట్ క్వారీ ప్రాంగణంలో గురువారం బల్లికురవ మండలంలోని కొప్పెరపాడు, వల్లాపల్లి, వెలమవారిపాలెం, అంబడిపూడి, కొమ్మినేనివారి పాలెం, వైదన, కొప్పెరపాడు, యస్.ఎల్ గుడిపాడు, సూరేపల్లి, రామాంజనేయపురం, గొర్రె పాడు, కూకట్లపల్లి, కొత్తూరు, వెలమవారిపాలెం గ్రామాల క్లస్టర్, యూనిట్, బూత్ పేజీ నేస్తం సభ్యులతో అద్దంకి నియోజకవర్గం శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ సమీక్షించారు. అనంతరం తాజా రాజకీయాలు, ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలని, సూపర్ సిక్స్ పథకాలలో ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనతో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి, జగన్ పాలనలో నలిగిపోతున్న ప్రజలకు న్యాయం జరిగేలా, మద్దతిచ్చేలా గ్రామస్థాయిలో పోరాటం చేయాలని జగన్ రెడ్డి తన అసమర్ధ, స్వార్ధపూరిత విధానాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దెబ్బతీశారని అందరూ ఐకమత్యంతో పనిచేసి సైకో ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని ఆదిశగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ లక్షలాది మంది సమక్షంలో ఇటీవల చంద్రబాబు ప్రకటించిన జయహో బీసీ డిక్లరేషన్ తో వైసీపీ ప్రభుత్వానికి గుండెలు అదురుతున్నాయని, మూడేళ్లపాటు గ్రామగ్రామాన అధ్యయనం చేసి,బీసీలతో మాట్లాడి 140కి పైగా ఉన్న బీసీ కులాల్లోని ప్రతి వర్గాన్ని సంప్రదించి టీడీపీ-జనసేన పార్టీలు ప్రకటించిన ఉమ్మడి బీసీ డిక్లరేషన్ నభూతో అన్నవిధంగా చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించిన జగన్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 16,700 మందికి రాజ్యాంగపరమైన పదవులు దూరం చేశాడు. రూ.75వేలకోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లించాడని దుయ్యబట్టారు. బీసీ వర్గాల్లో చేతి వృత్తుల్ని నమ్ముకు న్నవారికోసం చంద్రబాబు తీసుకొచ్చిన ఆదరణ పథకాన్ని జగన్ రెడ్డి రద్దు చేశాడు. ఆదరణ పనిముట్లు,పరికరాలను తుప్పుపట్టిపోయేలా చేయడానికి ముఖ్యమంత్రి ఇష్టపడ్డాడుగానీ, బీసీలకు ఇవ్వలేదు.బీసీలపై జగన్ సాగించిన మారణహోమం ఎప్పటికీ మరువలేనిది. తన పాలనలో నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య సహా దాదాపు 300 మంది బీసీ నేతల్ని దారుణంగా చంపించిన బీసీ ద్రోహి జగన్ రెడ్డి. వేలాది మంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టించి వారిని చిత్రహింసలకు గురిచేయించాడు. తన అక్కను ఏడిపిస్తున్నాడని అడ్డుకున్న చిన్నారి మణికంఠను పెట్రోల్ పోసి తగలబెట్టిన వైసీపీ దుర్మార్గుల దుర్మార్గాన్ని సమర్థించిన జగన్ రెడ్డి బీసీ వ్యతిరేక నైజాన్ని ఎప్పటికీ మరువ కూడదన్నారు. కీలక పదవుల్ని బీసీలకే ఇచ్చామని, 70శాతం నామి నేటెడ్ పదవులు బీసీలతో నింపామని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్‌గా ఇప్పుడు జగన్ రెడ్డి ఎవరిని నియమించారో, టీడీపీ ప్రభుత్వంలో ఎవరున్నారో చెప్పాలని ప్రశ్నించారు చంద్రబాబునాయుడు నాడు పుట్టాసుధాకర్ యాదవ్,కాగిత వెంకట్రావు వంటి బీసీ నాయకుల్ని టీటీడీ ఛైర్మన్లను చేస్తే,జగన్ రెడ్డి తన సొంత సామాజిక వర్గానికి చెందిన వై.వీ.సుబ్బారెడ్డి,కరుణాకర్ రెడ్డిని ఛైర్మన్లుగా నియమించిన ఘనుడు అని అన్నారు.

వెలిగొండ ప్రారంభం జగన్ ఎన్నికల జిమ్మిక్కులు.ప్రకాశం జిల్లాలోనే ప్రాముఖ్యత కలిగినటువంటి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టుపై ప్రకాశంజిల్లా ప్రజలను మరోసారి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన రెండు టన్నెళ్ళు పూర్తికాకుండానే నీళ్ళు ఇచ్చి జాతికి అంకితం చేశామని తెలుపుతూ పైలాన్ ప్రారంభించిన జగన్ రెడ్డి గొప్పలు చెప్పుకోవడం సరికాదని అన్నారు, అంతేకాకుండా వచ్చే జూన్, జూలై మాసంలోనే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు నీళ్లు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నిర్వాసితుల ఊసేలేకుండా వారికి ఇవ్వాల్సిన ఎస్ఏ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై కానీ, పునరావాసంపై కానీ స్పష్టమైన ప్రకటన చేయకుండా రెండు మూడు నెలలలో కోట్ల రూపాయలు ఇస్తాననడం ఎన్నికల కోసం నిర్వాసితులను మభ్యపెట్టడమేనని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, మండల నాయకులు, ఆయా గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏ పాలన కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలి: ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: కూల్చే పాలన కావాలా ?అభివృద్ధి పాలన కావాలా ?ప్రజలే నిర్ణయం తీసుకోవాలని సిద్ధం సిద్ధం అంటున్న జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపటానికి రాష్ట్ర ప్రజానీకం సంసిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజవకర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని 3వ వార్డు ఉప్పు చెరువు ప్రాంతంలో పార్టీ నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, బాబు షూరిటీ బాండ్లను ప్రజలకు అందజేసిన అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఅని తన దుర్మార్గపు పరిపాలనలో రాష్ట్ర ప్రజానీకంపై పన్నుల భారాన్ని మోపి, తాడేపల్లి ప్యాలెస్ ఖజానాను నింపుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయి, ఇంటి పన్ను, కరెంట్ పన్నులు, ఆఖరికి చెత్తపై కూడా పన్ను వేసిన ఘనత ముఖ్యమంత్రిది అని ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టులు చేయడం, వారిపై అన్యాయాలకు పాల్పడడం తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు. జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చక, ఇక ఆ పార్టీ గెలవదని తెలిసి, వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం పక్క పార్టీలకు వలసలు వెళుతున్నారు అని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజానీకం వైస్సార్ పార్టీని ఇంటికి సాగనంపడానికి సంసిద్ధంగా ఉన్నారు అని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు పువ్వాడి కోటయ్య, 3వ వార్డు నాయకులు మరియు వడ్డెళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, కల్లూరి వెంకటేశ్వర్లు, పీలా శ్రీనివాసులు, సయ్యద్ జియావుద్దీన్, నగర జయకృష్ణ, షేక్ గౌస్ బాషా, షేక్ శతాక్షి, చుంచు వేణు, ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, గుమ్మా శివ, మనికే మాల్యాద్రి, బద్దిపూడి శికామణి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా గెలుపు లక్ష్యంగా పనిచేయాలి: బుర్ర మధుసూధన్‌యాదవ్





గుడ్లూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్య సాధన కోసం వైకాపా గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కందుకూరు వైకాపా ఇన్‌చార్జ్ బుర్ర మధుసూధన్‌యాదవ్ అన్నారు. గుడ్లూరులో జరిగిన వైకపా ఆత్మీయ సమావేశంలో బుర్ర పాల్గొన్నారు. కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదట సారిగా గుడ్లూరు వచ్చిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ను వైకాపా వర్గీయులు ఘన స్వాగతం పలికారు. గుడ్లూరు సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బుర్రా మధుసూదన్ యాదవ్ అనంతరం అంకమ్మ తల్లి గుడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ మండల నాయకులు, కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, మహిళలు, అభిమానులు హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఈసారి జగన్‌కు ఓటు వేయొద్దమ్మా!

## -ఇంటూరి సౌజన్య



కందుకూరు, మేజర్‌న్యూస్: ఈసారి జగన్ కు ఓటు వేయొద్దమ్మా ! ఇప్పటికే ఆయన రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. మరోసారి ముఖ్యమంత్రి అయితే మనకు ఏమి మిగల్చరు. మన అందరి జీవితాలు మరింత ఇబ్బందుల్లో పడతాయి. పేద మధ్యతరగతి ప్రజలు బ్రతికే పరిస్థితి ఉండదు. ఈసారి ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండమ్మా !... అంటూ ఇంటూరి సౌజన్య సూచించారు. పట్టణంలోని 17వ వార్డు తూర్పు సాలిపాలెం, తూర్పు యాదవపాలెం, గోపాల్ నగర్ ప్రాంతాలలో గురువారం సాయంత్రం పార్టీ నాయకులు, మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. కందుకూరు పట్టణంలో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వేసిన రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ఇంకా పలు అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ చంద్రబాబు నాయుడు అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తప్పక మద్దతు ఇవ్వాలని అభ్యర్ధించారు.



ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మి రాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పొడపాటి రాద, నాయకులు కాకుమాని మాల్యాద్రి, గుమ్మడి శివకృష్ణ, గుమ్మడి ప్రసాదు, పాపనిబోయిన మహేష్, తూపిలి వెంకట్రావు, గల్లా రామానాయుడు, గల్లా రమణయ్య, గల్లా హరిబాబు, గల్లా రాధాకృష్ణ, పిడికిటి రఘు, దివి శ్రీనివాసరావు, జంపాల శ్రీకాంత్, జంపాల వెంకటేశ్వర్లు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రకాశం పాలిటెక్నిక్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర

కందుకూరు, మేజర్‌న్యూస్: స్వచ్ఛమైన మరియు పునరుత్పాదక పవన శక్తి నుంచి ఇంధనాన్ని కాల్చకుండా కాలుష్య రహితంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తారని యన్.సి.ఇ.డి.సి ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్, ఆపరేషన్స్ ఇంజనీర్స్ ఆర్.సొల రాజన్ మరియు యన్.దినేష్ ప్రకాశం విద్యార్థులకు వెల్లడించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల డిప్లమా విద్యార్థులు బుధవారం నెల్లూరు



సమీపంలోని నరసింహ కొండ విండ్ మిల్స్ ను సందర్శించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. ప్రకాశం విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రతి ఏట విజ్ఞాన యాత్రలు ఏర్పాటు చేయడం తమ కళాశాల ఆనాయితీ అని డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ వెల్లడించారు. పారిశ్రామిక విజ్ఞాన కార్యక్రమంలో భాగంగా యన్.సి.ఇ.డి.సి ఇచ్చిన అనుమతి మేరకు విద్యార్థులు విండ్ మిల్స్ ను సందర్శించారు. మేఘావృత సమయంలో రేయింబగలు విండ్ మిల్ లో విద్యుత్ ఉత్పత్తి



సాధ్యమవుతుందని వివరించారు. విద్యుత్ కేంద్రం లో 1.25 మెగా వాట్స్ సామర్థ్యంతో నిర్మితమై ఉన్న రెండు పవన పవర్ ప్లాంట్స్ పని తీరును ప్రత్యక్షంగా వీక్షించారు. ప్లాంట్ సిబ్బంది సహకారంతో విద్యార్థులు వివిధ పరికరాల పనితీరును ప్రయోగాత్మకంగా తెలుసుకున్నారని కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. గురు శేషు పేర్కొన్నారు. విజ్ఞాన యాత్రలో అనంతరం విద్యార్థులు నెల్లూరులోని జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి, కామాక్షి అమ్మవారి మరియు వేదగిరి లక్ష్మి నరసింహ వారి దేవాలయాలను సందర్శించారు. విజ్ఞాన యాత్రలో విద్యార్థులతో పాటు కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఆరిఫ్, గురు శేషు, సులోచన మరియు శైలజ లు పాల్గొన్నారు.





# అక్కున చేర్చుకునేలా.. ఇంటూరి దంపతుల ప్రచారం

'ఇంటూరి'కి జై కొడుతున్న కందుకూరు జనం
ప్రజాసేవ కోసం ప్రజాక్షేత్రంలోకి నాగేశ్వరరావు దంపతులు

కష్టాన్ని, శ్రమను చూసి అక్కున చేర్చుకుంటున్న ప్రజలు

ఇంటూరి నాయకత్వంలో విజయవంతంగా పార్టీ కార్యక్రమాలు

ప్రతి కుటుంబానికి నేనున్నానంటూ ఇంటూరి భరోసా

నిజం గెలవాలితో రాష్ట్రస్థాయిలో గుర్తింపు

కందుకూరును టిడిపికి కంచుకోటగా మార్చిన వైనం

చిరు వ్యాపారులు, మహిళలు, దివ్యాంగులకు అండగా

భర్త ఆశయాలకు శంఖారావం పూరించిన సౌజన్య

ఎక్కని గడపలేదు.. పలకరించని వ్యక్తి లేడన్నట్టుగా ప్రచారం

సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉన్న కందుకూరు నియోజకవర్గంలో గత రెండు దశాబ్దాలుగా పార్టీ కత్తి మీద సాముగా మారింది. కందుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా ఇంటూరి నాగేశ్వరరావును నియమించిన తరువాత పరిస్థితి మారింది. టిడిపి గెలుపు నల్లేరుపై నడకలా మారిందని పార్టీ వర్గీయులంటున్నారు. ఇన్‌చార్జ్‌గా నియమితులైనప్పటి నుంచి ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ పటిష్టత కోసం చేయని కష్టం లేదు పడని శ్రమలేదు. కకావికలమై ఉన్న పార్టీ శ్రేణులకు తాను ఉన్నానంటూ ధైర్యం కలిపించి పార్టీకి పునర్జీవం పోశారు. నాగేశ్వరరావు నాయకత్వంపై నమ్మకం పెంచుకున్న క్యాడర్ ఆయన వెంటనడుస్తూ కందుకూరులో 2024లో పసుపు జెండాను ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. నాగేశ్వరరావు గత రెండేళ్ల నుంచి తొలుత తమ తెలుగుదేశం కుటుంబాన్ని చక్కదిద్దే పనిలో పూర్తిస్థాయిలో నిమగ్నమై ఎక్కడా నాయకులను మార్చకుండా అందరికీ సమాన ప్రాధాన్యత కల్పిస్తూ పార్టీ కార్యక్రమాలు చేయడంలో తనన మార్క్ రాజకీయాన్ని కొనసాగిస్తున్నారు.

**అధిష్టానం ఆదేశం శిరోధార్యంగా కార్యక్రమాలు**

పార్టీ అధిష్టానం గత రెండేళ్ల నుంచి ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంలో నాగేశ్వరరావు కృషి ఆ పార్టీ వర్గీయులు ప్రసంశిస్తున్నారు. ఒక వైపు వ్యాపారం, మరో వైపు రాజకీయంతో ఒత్తిడికి గురవుతున్నా వ్యాపారం, కుటుంబానికి మించి పార్టీ కోసం తనను నమ్ముకున్న తెలుగు తమ్ముళ్ల కోసం నిరంతరం తన సేవలను అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. టిడిపి అధిష్టానం రూపొందించిన ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు టిడిపి క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు కదులుతున్నారు. కందుకూరు భవిష్యత్తు ఇంటూరి నాగేశ్వరరావుతోనే ప్రగతిపథంగా ఉంటుందనే విధంగా ప్రజల మన్ననలు పొందారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు సూచనల మేరకు నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నారు. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళంను కందుకూరు నియోజవకర్గంలో విజయవంతం చేసి టిడిపి ఎవరు సాటి రారు అనే విధంగా రాజకీయప్రత్యర్థులకు సంకేతాలు పంపారు.నారా భువనేశ్వరరి చేపట్టి నిజం గెలవాలి కార్యక్రమంతో టిడిపి కందుకూరులో ఎంత బలంగా ఉందో నిరూపించడంలో నాగేశ్వరరావు సక్సెస్ సాధించారు.

**అమ్మా.. పెద్దాయన.. తమ్ముడూ.. మీకు నేనున్నానంటూ...**

కందుకూరు నియోజకవర్గంలో ప్రజలను కేవలం ఓటర్లుగానే రాజకీయ పార్టీలు భావిస్తున్న పరిస్థితుల్లో రాజకీయాలకు కొత్త భాష్యం చెప్పారు ఇంటూరి నాగేశ్వరరావు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వారి కష్టాల్లో భాగస్వామి అయ్యేందుకు చేపట్టిన కార్యక్రమాలలో ప్రతి ఇంటి గడప ఎక్కారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి అండగా తాను ఉన్నానని నాగేశ్వరరావు భరోసా కల్పించారు. ఇంటింటికి ఇంటూరి, బాబు ష్యూరిటి-భవిష్యత్తు గ్యారెంటీతో పాటు అనేక కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. వారి కష్టాలను చూసి తన వంతు ఆర్థిక సహాయం అందించడంలో నాగేశ్వరరావు చేసిన ప్రయత్నం కందుకూరు నియోజవర్గంలో ఇప్పటి వరకు ఎవరు చేయలేదని ప్రజలు అంటున్నారు. నాగేశ్వరరావు సహాయం సహకారం పొందని వారు కందుకూరు నియోజకవర్గంలోని ఏ మండలంలో లేరనేది బహిరంగ రహస్యం.

**నిజం గెలవాలితో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు**

అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు సమయంలో రాష్ట్రంలోనే ఎక్కడా జరగని విధంగా కందుకూరులో టిడిపి నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, ఆందోళనల చేపట్టిందంటే వాటిని విజయవంతం చేయడంలో ఇంటూరి నాగేశ్వరరావుతోనే సాధ్యమైందని టిడిపి శ్రేణులు అంటున్నాయి. చంద్రబాబు కోసం 52 రోజుల పాటు నిరంతరం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి వర్గీయులు జరిగిన కుట్రలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. ప్రకాశంలో ఉన్న కందుకూరును నెల్లూరు జిల్లాలో కలిపినప్పుడు చేపట్టిన కార్యక్రమాలలో టిడిపి వర్గీయులలో నాగేశ్వరరావు ఉత్సాహాన్ని నింపి ప్రభుత్వ చర్యను తూర్పారబట్టారు.

**చిరువ్యాపారులకు, మహిళలకు అండగా...**

ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేని కందుకూరులో విపక్ష పార్టీలో ఉన్నా కూడా ప్రజలకు మేలు చేయవచ్చని ఇంటూరి నాగేశ్వరరావు నిరూపించారు. రెండు దశాబ్దాలుగా ఎలాంటి పరిశ్రమలు, జీవన అవకాశాలు మెరుగ్గాలేని కందుకూరు నియోజవకర్గంలోని ప్రజల కోసం తన వంతు అండగా నారా లోకేష్ స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయి. సుమారు 200 మంది చిరు వ్యాపారుల జీవనం కోసం తోపుడు బండ్లను అందజేశారు. మహిళల కోసం ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి 150 మంది మహిళలకు మూడు నెలలు శిక్షణతో పాటు వారి ఉపాధికి ఉచితంగా కుట్టుమిషన్ అందజేసిన ఘనత నాగేశ్వరరావుకు దక్కుతుంది. అలాగే వికలాంగులకు ట్రైసైకిల్స్ అందజేసి అందరివాడిలా నాగేశ్వరరావు ప్రజాదరణ పొందుతున్నారు.

**భర్త ఆశయాలకు శంఖారావం పూరించిన సౌజన్య**

కందుకూరులో తెలుగుదేశంపార్టీ గెలవాలి, కందుకూరు అభివృద్ధి కోసం తన భర్త ఆశయాలు కార్యరూపం దాల్చాలంటే ప్రజల మద్దతు కావాలని నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య చేపట్టి శంఖారావంకు పట్టణ ప్రజల నుంచి అశేష ఆదరణ లభిస్తుంది. కందుకూరు అభివృద్ధితో పాటు మహిళలు, యువత, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే రాష్ట్రంలో చంద్రబాబు, కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు గెలిపించుకుంటేనే సాధ్యమని సౌజన్య చేస్తున్న ప్రచారానికి ప్రజలు భారీగా మద్దతు ఇస్తున్నారు. సౌజన్య పర్యటిస్తున్న ప్రాంతాల్లో మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆమెకు బహిరంగంగా మద్దతు ఇస్తూ మేము ఇంటూరి గెలుపులో భాగస్వాములు అవుతామని అంటున్నారు. కందుకూరు నియోజకవర్గంలో గెలుపోటములను నిర్ణయించేది పట్టణ ప్రాంతంలో ఉంటే తటస్థ ఓటర్లు ఇప్పటికే ఇంటూరి నాగేశ్వరరావు పడుతున్న కష్టాన్ని, ప్రజలకు సేవ చేయాలని ఆయన చేస్తున్న కృషిని మహిళలు, యువత, విద్యావంతులు, మేధావులు గుర్తించారు. ఆయన పర్యటిస్తున్న ప్రాంతాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయన వెంట నడుస్తున్న తరుణంలో కందుకూరులో ఇంటూరి గెలుపు ఇక లాంఛనమే అని ప్రజలు అంటున్నారు.

# దామచర్లను గెలిపించుకుంటాం

ఒంగోలును అభివృద్ధి చేసుకుంటాం – 11వ డివిజన్‌లో 'నారీ కోసం నాగ సత్యలతమ్మ'లో మహిళలు






ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో దామ చర్ల జనార్ధన్‌ను గెలిపించుకుంటాం, ఒంగోలును అభివృద్ధి చేసుకుంటామని మహిళలు ముక్త కంఠంతో చెబుతున్నారు. నారీకోసం - నాగ సత్యలతమ్మ కార్యక్రమంలో భాగంగా గురు వారం 11వ డివిజన్‌లో అయ్యన్న శెట్టి సత్రం నందు వద్ద నిర్వహించారు. స్థానిక మహిళలతో దామచర్ల నాగ సత్యలతమ్మ మాట్లాడారు. వారు పడుతున్న సమస్యలు, డివిజన్ అభివృద్ధిపై ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఐదేళ్ళ వైసిపీ పాలనలో ఒంగోలుతో పాటు మా డివిజన్ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని మహిళా లోకం ముక్తకంఠంతో చెప్పారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బిసీలపై చిన్న చూపు తగదు

ఎన్నికల్లో బిసీల సత్తా ఏంటో చూపిస్తాం

ఏపి బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అన్ని రాజకీయ పార్టీలు బీసీలను చిన్న చూపు చూస్తున్నాయని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు మండి పడ్డారు. గురువారం ఒంగోలులో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు ఇటీవల ప్రకటిస్తున్న సీట్ల కేటాయింపులే అందుకు నిదర్శనమన్నారు. జనాభాలో 54 శాతమైన 141 కులాలుగా ఉన్న బీసీలను అన్ని ఆధిపత్యకుల పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయ న్నారు. పార్టీ ఫిరాయింపుదారులకు, అగ్రకుల సంపన్న వర్గాలకు మాత్రం రాత్రికి రాత్రే సీట్లు కేటాయి స్తున్నారన్నారు. బీసీలకు సీట్లు కేటాయించడంలో వైసిపి, టిడిపి జనసేన కూటమి నాటకలాడుతు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఉమ్మడి జిల్లాలోని సగం ఎమ్మెల్యే సీట్లు, రాష్ట్రంలోని సగం ఎంపీ సీట్లు అన్ని పార్టీలు విధిగా బీసీలకు కేటాయిం చాలని లేకుంటే, అగ్రకుల పార్టీల ఆధిపత్యానికి ఇవేఆఖరి ఎన్నికలవుతాయని కేసన హెచ్చరించారు. అందుకే నేటి రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరత ఉందన్నారు. 2024 ఎన్నికల్లో బీసీల రాజకీయ విధి, విధానాలను రూపొంది ంచడానికి గుంటూరులో 'రాష్ట్రస్థాయి బిసిల రాజకీయ ప్లేనరీ'కి, అన్ని జిల్లాల నుండి బీసీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాల్సిందిగా శంకర రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బలగాని ఆంజనేయులు, రాష్ట్ర యువజన సంఘ ఉపాధ్యక్షులు గుర్రం ద్వారకా శ్రీను, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లకొండ నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీజ్, నగర అధ్యక్షుడు మోటే భాస్కర్, నగర ప్రధాన కార్యదర్శి పోతులూరి శివ బ్రహ్మాచారి, జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి నాగరాజు, నేతలు వంకేశ్వరపు గోవిందు, మాచవరపు నాగాంజనేయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందాలంటే ఉగ్ర గెలవాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి అభివృద్ధి చెందాలంటే ప్రస్తుతం డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో మాత్రమే సాధ్యమవుతుందని వెలిగండ్ల మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కొండు వెంగల్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన వెలిగండ్ల ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. కొండు వెంగల్ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శాసనసభ్యులుగా పనిచేసిన సమయంలో కనిగిరి ఎంతో అభివృద్ధి చెందిందని కనిగిరిలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని రాజకీయాలకతీతంగా ఎంతోమందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు చేయించి ఆదర్శంగా నిలిచాడు అని చెప్పారు. రాబోవు రోజుల్లో కనిగిరి మరింత అభివృద్ధి చెందాలంటే ఉగ్ర నరసింహారెడ్డితోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఉగ్ర నరసింహారెడ్డికి తెలుగుదేశం పార్టీకి నా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాను అని అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేలం ఇంద్రభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రజలు పార్టీలకతీతంగా ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు



మీనిగా కాశయ్య, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మొటాటి సుబ్బారెడ్డి, మరపగుంట్ల యువ నాయకులు ముత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బొబ్బ నాగభూపాల్ రెడ్డి, తిరుపతయ్య, అబ్బా తిరుపతయ్య బత్తుల తిరుపతిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలలు చట్టాల పట్ల అవగాహన ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: నేటి సమాజంలో మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం అని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి టి. వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం స్థానిక అంగన్వాడీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళలు వివిధ రంగాలలో ప్రతిభ కనపరస్తు పురుషులతో సాటిగా అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని కొనిఆడారు. గృహ హింస, వరకట్నం వేధింపులు వంటి పలు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిరోదించడం, ఫోక్సో, దిశ చట్టాలపై, మహిళల అక్రమ రవాణా, చిన్న పిల్లలపై అఘాత్యాల పట్ల అవగాహన కలిగివుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లల పట్ల వివక్షత చూపకుండా ఉన్నత చదువులు చదివించి సమాజానికి సేవ చేసే విధంగా ఆడపిల్లలను తీర్చిదిద్దాలని జడ్జి కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి యల్. జగదీష్ కుమార్, న్యాయవాదులు హరికుమార్, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయస్థాన సిబ్బంది, ఐసీడియస్ ప్రాజెక్టు సిడీపీఓ డి.మాణిక్యం, సూపర్ వైజర్లు శివ జ్యోతి, నాంచారమ్మ, రజని, నాగలక్ష్మి, సునీత, సిబ్బంది, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వచ్చే ప్రతి భక్తునికి సౌకర్యాలు కల్పిస్తున్నాం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ బాల కోటేశ్వ రస్వామి దేవస్థానం అరవపల్లి తిరణాలను తిలకించేందుకు వచ్చే ప్రతి భక్తునికి ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ లోయ బాబు నాంచారయ్య అన్నారు బుధవారం ఆలయ ప్రాంగణంలోని ప్రతి ప్రాంతాన్ని ఆయన సందర్శించి ప్రజల భక్తుల సౌకర్యార్థం చుట్టుపక్కల బ్లీచింగ్ మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేయించారు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్నదానాలు కూడా ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తమ కుటుంబాల కొరకు ప్రార్థించుకోవాలని ఆయన కోరారు ప్రతి ప్రాంతంలో ఎలాంటి అలజడులు లేకుండా ప్రణాళికలను సిద్ధం చేశామని పశువులను తోలుకొచ్చే వారు కూడా వాటికి కావలసిన నీరు కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు ప్రతిష్టాత్మకంగా జరిగే అరవపల్లి తిరుణాలలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని సర్పంచ్ కోరారు.

## శ్రీశైల మల్లన్న తలపాగా ఊరేగింపు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఈనెల 8వ తేదీన జరుగు మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంపై, నవనందులపై అలంకరించు తలపాగా చీరాల మండలం హస్తినాపురం నందుగల పృధివి వెంకటేశ్వర్లు మరియు కుమారుడు సుబ్బారావు అత్యంత భక్తి శ్రద్ధలతో 41 రోజు తయారు చేసిన తలపాగా ఈరోజు హస్తినాపురం నుండి వేటపాలెంలోకి ఊరేగింపుగా రావడం జరిగింది ఆణుమల్లి మల్లిపేటలోని శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయం వద్ద చేరి, మరలా ఊరేగింపుగా పందెలపల్లి చేరనుంది. ఈ సందర్భంగా భక్తులు యారాసు అరుణ్ బాబు మాట్లాడుతూ అనాదిగా దేవాంగులచే అలంకరిం పబడు ఈ తల బాగా హస్తినాపురం పృధివి వారు తయారు చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ తలపాగాను మహాశివరాత్రి నాడు శ్రీశైల మల్లన్నకు నవనందులకు అర్ధరాత్రి అలంకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగ్రత్తని పోతురాజు, గుత్తి శ్రీనివాస్ బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన నారాయణస్వామి దేవస్థానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రికి దేవస్థానం పరిసరాలను ఆవరణ మంతా రంగులతో అలంకరించి విద్యుత్ దీపాలు వెలుగులు పచ్చనిపందిర్లతో ముస్తాబై క్యూలైన్లు దర్శన వసతులు అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్లు దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం పరిసరాలలో వాహనపార్కింగ్ దర్శనక్యూలైన్లు తాగునీటి వసతి ఇతర భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చైర్మన్ ఇఓ తెలిపారు.అదేవిధంగా సప్తాహ్నిక మహాశివరాత్రి సందర్భంగా ఆరవరోజు గురువారం ఉదయం స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం కళశారాధన మండపంలో దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదశర్మల ఆధ్వర్యంలో అర్చకబృందం ఉభయదాతలచే దత్తాత్రేయ చండీ హిమపూజలు



నిర్వహించి లఘుపూర్ణాహుతి నిర్వహించి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ఇఓ గిరిరాజు నరసింహబాబు, దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్లు పాములపాటి మాధవప్రసాద్ దంపతులు, దుగ్గిరెడ్డి జయరెడ్డి దంపతులు ఉభయదాతలు జిల్లెళ్ల విష్ణునారాయణరెడ్డి దంపతులు కుటుంబసభ్యులు జిల్లెళ్ల ఆడివిరెడ్డి, యం.నారాయణరెడ్డి, పలువురు భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైజ్ఞానికోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని శ్రీ సాయి పాఠశాల నందు వైజ్ఞానికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల వైజ్ఞానిక ప్రాజెక్ట్‌ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు శేషమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానంతో పాటు, వ్యవసా యం,ప్రకృతికి దగ్గరగా ఎలా జీవించాలి, ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించుట,ప్రకృతి ఒడిలో నేర్చుకోవాల్సిన అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్.మౌనిక, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వాదుల నియోజవర్గ స్థాయి సదస్సును జయప్రదం చేయాలి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర దళితసేన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 25వ తారీకు అంబేద్కర్ సామాజిక భవనం కి స్థలం కేటాయించి భవనం నిర్మాణానికై దర్శి నియోజకవర్గంలో అంబేద్కర్ వాదుల సదస్సు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రచార వాల్ పోస్టర్లను మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పరిశిపోగు రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రదళితసేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఐదు మండలాల పరిధిలో నియోజకవర్గ కేంద్రమైన భారతరత్న రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం లేక అనేక సందర్భాల్లో జిల్లా ఉన్నతాధికారుల నుండి మండల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించిన పట్టించుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దర్శి నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ భూ బకాసురులు చేతుల్లో పర్మిషన్ లేకుండా ప్రైవేట్ గా వెంచర్లు వేస్తున్న అటువైపు అధికారులు కన్నీటి చూడకపోవటం బాధాకరం.



అధికారుల నిర్లక్ష్యం నిదర్శమని ఆయన అన్నారు. ఈనెల 25వ తారీకున దర్శి నియోజకవర్గ అంబేద్కర్ వాదుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకి అంబేద్కర్ వాదులు, ప్రజా సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యుదయవాదులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మోషే, మాదిగ మహానాడు జిల్లా అధ్యక్షులు గట్టుపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి: చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతి నిధులు కలసి పని చేయాలని చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. నగర పంచాయతీలోని 10వ వార్డులో గురు వారం చైర్మన్ పర్యటించారు. వార్డులోని పారిశుద్ధ్య పనులను పరిశీలించి ఎప్పటికప్పుడు తీసివేసి వీధులను శుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ్య కార్మికు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రహీం, ఎఈ శ్రీనివాస్, కౌన్సిలర్లు దత్తాత్రేయ, దినకర్, అంజి నాయుడు, పత్తిపాటి, నారాయణ పాల్గొన్నారు.

## అన్నదాతలను పట్టించుకోని జగన్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జగన్ ప్రభుత్వంలో అన్నదాతలకు తీవ్ర నష్టం జరిగిందని, 5సంవత్సరాలు కాలంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించలేదు అని వేముల గ్రామ సర్పంచ్ గజ్జెల సుబ్బారెడ్డి అన్నారు. ప్రతి పల్లెకు టీడీపీ ప్రజయాత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేములలో గజ్జెల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రానికి ఒక్క ప్రాజక్ట్ కూడా సాధించలేదు అన్నారు. అయిదు సంత్సరాలుగా ప్రకాశం జిల్లాకు ఒరగ పెట్టింది ఏమి లేదు అని, టీడీపీ హయాంలో అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వం ఏమి చేయలేదు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మించడంలో పూర్తిగా ఫెయిల్ అయినారు



అన్నారు. రాష్ట్రానికి, రైల్వే ప్రాజెక్టులు, పోర్టులు నిర్మాణం, అమరావతి రాజదాని నిర్మాణాలు ఇలా ఎన్నో ఆగిపోయినాయి అని అన్నారు. కావున టీడీపీ, జనసేన గెలిస్తే అన్ని సాధించడం సులభంగా ఉంటుంది అని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జెల సుబ్బారెడ్డి, దూళ్ల బాలయ్య, ఏడు కొండలు, బేత కోటిరెడ్డి, భూమా కోటిరెడ్డి, గజ్జెల అంకిరెడ్డి,అనిపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బి.చిన బాలగురవయ్యా, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.



## నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి: కదిరి పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల యందు చేపడుతున్న నాడునేడు పనులను గురువారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల గదుల్లో వేసిన టైల్స్ కిటికీలు అదేవిధంగా నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# అందరూ కలిసుంటేనే ఆనందం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: అందరం కలిసి మెలసి జీవనం సాగిస్తేనే ఆనందంగా ఉండ వచ్చునని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి సూచిం చారు. స్థానిక ఎల్‌బిఎస్‌నగర్ లోని షాదీఖానాలో గురువారం ముస్లింలందరూ ఆత్మీయ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా కరణం బలరాం కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ ఐక్యమత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు, షేక్ సలీమ్, షేక్ మహిమూద్, షేక్ కబీర్, షేక్ అల్లాభక్షు, అబ్దుల్ రహీమ్, షేక్ వలి, షేక్ నాగూర్‌బాష, షేక్ జవాబ్, షేక్ సుభాని, సయ్యద్ అమీర్, షేక్ రహిమాన్, షేక్ బుడే, అల్లబ్ భాయ్, పఠాన్ రహమతుల్లా, షేక్ సత్తార్, షేక్ మకుంభాష, షేక్ అబ్దుల్, షేక్ సుభాని, షేక్ అల్లా భక్షి, షేక్ జిలాని, జాకబ్, షేక్ యామిన్, షేక్ ఖాదర్‌భాష, షేక్ బుజ్జి, షేక్ జిలాని, షేక్ షరీఫ్, సయ్యద్ బాబు తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# చిత్ర కళా ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

చీరాల, మేజర్‌న్యూస్: మా పాఠశాలకు చెందిన విద్యార్థులు చిత్ర కళా ప్రదర్శనలో బంగారు పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయుడు బి సల్మాన్ రాజు తెలిపారు. స్థానిక పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు గురువారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సల్మాన్ రాజు మాట్లాడుతూ విజయవాడలో మార్చి 2వ తేదిన



రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక సాంస్కృతిక కమీషన్ మరియు డ్రీమ్ ఆర్ట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చిత్రకళా ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనలో మా పాఠశాలకు చెందిన విద్యార్థుల్లో ఇద్దరు బంగారు పతకాలు, నలుగురు రజక పతకాలు సాధించినట్లు వెల్లడించారు. వడ్డేశ్వరం కెఎల్ విశ్వ విద్యాలయంలో మార్చి నెల మొదటి వారంలో ఇండియా ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించగా మా విద్యార్థులు మానేపల్లి మురళి, ఏసురాజులు ప్రదర్శించిన చిత్రాలకు బంగారు పతకాలు వచ్చాయని పేర్కొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు చిత్రకళా ప్రదర్శనలో పాల్గొనగా పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామని హెచ్ ఎం సల్మాన్ రాజు అన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గైడ్ ఉపాధ్యాయులు అయిన కూరపాటి వెంకటరావు, పవని భానుచంద్రమూర్తి, వై గాంధీ, రాజేంద్రప్రసాద్ తదితరులు అభినందించారు.

# ఉచిత ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

చీరాల, మేజర్‌న్యూస్: ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాల్లో ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశానికి అర్హులైన పిల్లలు ధరఖాస్తు చేసుకోవచ్చునని ఎంఈవో పుల్లెల సుబ్రమణ్యేశ్వర రావు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఏపీఆర్‌టీఈ సెక్షన్ 12(1)సి ప్రకారం 25 శాతం సీట్లు సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించాలని ఇందులో ఎస్సీలకు 10శాతం,



ఎస్టీలకు 4శాతం, బీసీ, మైనార్టీలకు 6శాతం, అనాధ, విభిన్న ప్రతిభావంతులు, హెచ్‌ఐవి బాధిత పిల్లలకు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తారని తెలిపారు. ఈ నెల 5వ తేది నుంచి 25వ తేది వరకు 5 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు. పిల్లలకు 02-0402017 నుంచి 31-05-2017 లోపు జన్మించిన వారు అర్హులైన ఇతర వివరాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని లేదా టోల్ ఫ్రీ నంబర్ 14417ను సంప్రదించాలని సూచించారు.

# మామిడి సాగుపై రైతులకు అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో మామిడి తోటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని భీమవరం, కె.రాజుపాలెం,



ఆత్మకూరు గ్రామాల్లో మామిడి తోటలను అధికారులు, శాస్త్రవేత సందర్శించి రైతులు తీసుకో వలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖాధికారి సుబ్బారెడ్డి, శాస్త్రవేత్త సందీప్ నాయక్, మండల ఉద్యాన అధికారి బి.జ్యోతి, గ్రామ ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

## - ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అన్నా





మార్కాపురం, మేజర్‌న్యూస్: పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి మనమందరం అండగా ఉండాలని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు అన్నారు. గురువారం మార్కాపురం పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీలోని డ్వాక్రా బజార్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన 4007 మందికి లబ్ధిదారులకు ఎమ్మెల్యే అన్నా ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగనన్న నన్ను మార్కాపురం నుండి పోటీ చేయాలని ఆదేశించారన్నారు. కావున రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు.పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చాక మళ్లీ ఎన్నికల సమయంలో మాత్రమే ఆ హామీలను అరకొరగా అమలు చేస్తున్న పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. పేదవాడి సొంతింటి కల సాకారం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి పట్టాలు అందించి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. వారికి మరింత అండగా ఉండి ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయించి రిజిస్ట్రేషన్ పత్రాలు అందించి పూర్తి హక్కులు కల్పించడం జరిగిందన్నారు. తాము ఖర్చు చేస్తున్న ప్రతి పైసా పేదల అభ్యున్నతి కోసమేనని స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో సీఎం జగన్ ముందుకెళ్తున్నారని, సంక్షేమ పథకాలు ఏ విధంగా అందిస్తున్నామో ప్రజలకు తెలుసన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే వైయస్సార్‌సీపీ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నాను పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, వైసీపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు మహాశివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు మహాశివరాత్రి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి శివపార్వతుల చిత్రపటానికి పూలమాల వేసి పూజ నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు దీపాలంకరణ చేయడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పాఠశాలలో తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లి పిల్లలను ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా మహిళా దినోత్సవ సందర్భంగా తల్లిదండ్రులు ఆటలు నిర్వహించడం జరిగింది. ఆటలలో గెలుపొందిన తల్లులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాశివరాత్రి పండుగ ప్రాముఖ్యతను తెలుగు ఉపాధ్యా





యుడు సిహెచ్ ప్రవీణ్ కుమార్ వివరించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు తల్లిదండ్రులకు ముందస్తు మహాశివరాత్రి, అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ ప్రవీణ్ కుమార్, కే.మమత, వై.వెంకట్ లక్ష్మి, పర్వీన్ జాకీర, శిరీష, మాబున్నీ, అంజలి, రేఖ, మంజ, శిరీష, అంజలి, విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పిడతల భాగ్య లక్ష్మమ్మ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బలహీన వర్గాల సేవా సంస్థ నిర్వాహకురాలు శిరిగిరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక విశ్రాంత ఉద్యోగ సంఘ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాతా శిశు సంక్షేమ శాఖ విశ్రాంత ఉపసం చాలకులు సుయాజ్, మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి సతీ మణి పి.భాగ్యలక్ష్మమ్మ, ఎంపీపీ కడప లక్ష్మీ హాజరైనారు. మహిళలు ఎందులోనూ వెనుకంజ వేయకుండా అన్ని రంగాలలో ముం దుండాలని మాతృ ట్రస్ట్



ద్వారా తిరుపతమ్మ సేవలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో వివిధ రంగాలలో సేవ చేసిన మహిళలకు సత్కరించి ముఖ్యఅతిథులు సుయాజ్, మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి సతీమణి పిడతల భాగ్య లక్ష్మమ్మను, ఎంపీపీ కడప లక్ష్మిని, మాతృ సమస్త నిర్వాహకులు సన్మానించి జ్ఞాపికల అందించారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గోటికే రవీంద్రనాథ్ రెడ్డి ప్రసంగించారు. పాల్గొనిన మహిళలందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.

# అధిష్టానం నిర్ణయించిన వారినే గెలిపిస్తాం

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థినే నియోజక వర్గంలో గెలిపించుకుంటామని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి గుద్దంటి చంద్రమౌళి అన్నారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామ అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం బీసీ సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గుద్దంటి



చంద్రమౌళి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు బీసీ డిక్లరేషన్‌లో ప్రవేశపెట్టిన పథకాలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అందే ఉమామహేశ్వరరావు, అవ్వారు సాంబయ్య, యర్రాకుల ప్రసాద్, విన్నకోట జగదీష్, సయ్యద్ ముతహర్, పొట్టేటి పాండురంగారావు, గుర్రం తిరుమలేశ్వరరావు, సంబారు రాఘవేంద్రరావు, కొప్పు రంగారావు, నందం లావణ్య, కొగితం రాంబాబు, నాశన సాంబశివరావు, ఆకురాతి వెంకటేశ్వర్లు, శీలం దేవరాజు, ఆకురాతి ఏడుకొండలు, కర్పేటి రవి, బూదాటి గోపి, సూరగాని బాలు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుద్ధ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అహర్నిశలు కృషి చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొనినా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర కీలకమన్నారు. సృష్టికి మూలం మహిళ అని సమాజంలో మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవంగా చూడాలన్నారు. తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పట్టణ పారిశు ధ్యం బాగుండాలని నిరంతరం శ్రమించే మహిళా పారిశుద్ధ కార్మికులను అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి సన్మానించడం, వారికి చీరలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సతీమణి సర్పంచ్ మంజు భార్గవి, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి తమ్మినేని సుజాత, మహిళా కౌన్సిలర్లు, రమణబోయిన ప్రశాంతి,దేవికీ సత్యవతి, దీప, దాసరి పద్మ, మహిళ నాయకులు భాగ్యమ్మ, దుర్గమ్మ, నాగమణి, షకీలా, భారతి, నాగూర్బీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాశిరాత్రికి 'రామతీర్థం' ముస్తాబు

## – ఏర్పాట్లును పరిశీలించిన దేవదాయశాఖ సహాయ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి..

## – రేపు రామతీర్థంలో గంగాబాలత్రిపుర సందరీ సమేత మోక్షరామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం







చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: దక్షిణ ఖాశీగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన రామతీర్థం మహాశివరాత్రికి ముస్తాబైంది. 8వ తేది శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్బంగా రామతీర్థంలోని శ్రీ గంగా బాలత్రిపుర సందరీ సమేత మోక్ష రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఉదయం 8 గంటల నుండి విఘ్నేశ్వరపూజ, అభిషేకాలు, రాత్రి 8 గంటల నుండి శ్రీస్వామి వారి లింగోద్భవకాలమునందు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాబిషేకము, బిల్వార్చన, అమ్మవారికి నవావరణ పూజాదులు, సహస్రనావార్చనలు జరగనున్నాయి.



**– ఏర్పాట్లును పరిశీలించిన దేవదాయశాఖ సహాయ కమిషనర్....**

నేడు మహాశివరాత్రికి రామతీర్థం పుణ్యక్షేత్రానికి భారీ సంఖ్యలో భక్తులు రానున్న నేపధ్యంలో స్వామి వారిని దర్శించుకొనేందకు భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లును దేవదాయశాఖ సహాయ కమిషనర్ జనార్ధన్‌రెడ్డితో ఇన్స్పెక్టరు వేణుగోపాల్, దేవస్థాన ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్స్ గూడ చిదంబరశాస్త్రి, గూడ రామోహన్ శర్మ, దేవస్థాన కార్యనిర్వహణాదికారి భాస్కర్‌రెడ్డి, చక్రవర్తిలు పరిశీలించారు. 9వ తేది శనివారం ఉదయం 8 గంటల నుండి శ్రీ గంగా బాలత్రిపుర సందరీ సమేత శ్రీ మోక్షరామలింగేశ్వరస్వామి కళ్యాణమహోత్సవం జరుగుతుందని దేవస్థాన ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్స్ తెలియజేశారు.

**– స్థల ప్రాస్తశ్యం...**

రామతీర్థం పుణ్యక్షేత్రానికి పురాతన చరిత్రతో పాటు భక్తులు నమ్మకాన్ని వమ్ముకానివ్వకుండా మోక్షాలు పొందే పుణ్యక్షేత్రంగా పేరొందింది. ఈ పుణ్యక్షేత్రంలోని శివలింగాన్ని సాక్షాత్తు శ్రీరామచంద్రుడు ప్రతిష్టించినట్లు చరిత్రకారులు నేటి యుగానికి తెలియపరస్తుంటారు. దేవస్థాన పరిదిలోని పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించటానికి దేవస్థానం వెనుక భాగంలో కొనేరు ఉన్నది. ఈ కోనేరుకు కూడా చరిత్ర ఉన్నట్లు భక్తులు విశ్వసిస్తుంటారు. శ్రీరామచంద్రుడు శివలింగాన్ని ప్రతిష్టించే సమయంలో శివలింగాన్ని అభిషేకించేందుకు రామబాణంతో కోనేరును త్రవ్వటంతో రామతీర్థంగా పేరువచ్చిందని, కొనేరు జలాలకు అత్యంత మహిమ శక్తులు ఉంటాయని భక్తుల నమ్మకం, ఈ కొనేరులో స్నానం చేస్తే సర్వరోగాల నివారణ అవుతాయని, కోనేటి లోని మట్టిని శరీరానికి తగిలితే విభూదిగా మారుతుందని భక్తులు ప్రగాడంగా విశ్వసిస్తుంటారు.

**– ఆలయంలో నూతన నిర్మాణాలకు దాతలు సహకరించండి....**

రామతీర్థంలోని శ్రీ మోక్షరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో నూతన నిర్మాణాలకు దాతలు సహకరించాలని దేవస్థాన దర్మకర్తలు, దేవస్థాన కార్యనిర్వహణాదికారి కోరుతున్నారు.

– 1. కోనేరు పునః నిర్మాణ పనులు......2. క్యూలైన్లుపై రేకుల రక్షణ.......

3. దేవస్థాన కార్యాలయ నిర్మాణము...4. శ్రీ వీరభద్రస్వామివారి దేవాలయము, శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయం, శ్రీ బదరీనారాయణస్వామి దేవాలయం మరియు శ్రీ సూర్యదేవాలయముల పునఃనిర్మాణం, 5.నక్షత్ర వనం పెంచుట.

# పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లో వాహనాలను నిలపాలి

## దర్శి డి.ఎస్.పి అశోక్ వర్ధన్ రెడ్డి

పొదిలిరూరల్ ,మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి, శ్రీ పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా శివాలయం దర్శనానికి వచ్చే భక్తులు వాహనాలను ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని పార్కింగ్ చేయాలని దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పోలీసులు





సూచించిన ప్రదేశంలో కాకుండా ఇతర ప్రదేశాల్లో వాహనాలు నిలిపితే జటపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గురువారం ఆయన శివాలయంలో జరుగుతున్న ఏర్పాటును పరిశీలించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కమిటీ కి సూచించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆటంకం కలగకుండా పశువుల యజమానులు తమ పశువులను ఇంటివద్దనే ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట సిఐ మల్లికార్జునరావు ఎస్సై జి కోటయ్య, శివాలయం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, ఈవో శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యులు రమణ కిషోర్, గంజి శ్రీను, ఆర్యవైశ్య సంఘం నాయకులు సామి రాజా తదితరులు ఉన్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయుడి విస్తృత ప్రచారం

## ఇంటింటికి తిరిగి తన తండ్రికి ఓటేయాలని అభ్యర్థించిన కృష్ణ చైతన్య

పొదిలి,మేజర్ న్యూస్ : తండ్రి గెలుపు కోసం ముందు టెండర్ సైతం లెక్కచేయకుండా గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్న కృష్ణ చైతన్య పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం స్థానిక విశ్వనాథపురంలోని ఉడుముల శ్రీనివాసరెడ్డి బజార్, బ్యాంక్ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో తన తండ్రి అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన అన్నా కృష్ణ వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలమాలు చేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా





సత్యనారాయణ, మాదాల వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్త పులి బ్రహ్మారెడ్డి, రాముల వీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబ వరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవల అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు,గుంటూరి పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మి , ముక్కు శ్రీనివాసరెడ్డి, మైనార్టీ నాయకులు రోటి ఎద్దాని, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముల్లా హసన్ వలి, ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్ -2 ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాచర్ల రోడ్డు వార్డు సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ టూ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి సందర్శించి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికి ఆదర్శం. దేశంలోని కోట్లాదిమంది ప్రజలు కేవలం అనారోగ్యంతో సరైన వైద్యం అందక వైద్య ఖర్చులు భరించలేక పేదరికంలోకి వెళ్ళిపోతున్నారు. అలాంటి సమయంలో జగనన్న ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ టపావళి, సహాయక ఇంజనీర్ శంకర్ నాయక్, నంద్యాల రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భార్గవ్ రెడ్డి, వార్డు వాలంటీర్స్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సుబ్బరాయుడుకు ఘననివాళులు

పొదిలి , మేనేజర్ న్యూస్: పంచాయతీరాజ్ శాఖ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన నూతలపాటి సుబ్బరాయుడు సంస్మరణ కార్యక్రమం గురువారం స్థానిక విశ్వనాధపురం లోని ఆయన స్వగృహం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,నాయకులు పాల్గొని స్వర్గీయ సుబ్బరాయుడు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 1992-93 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ముల్లా బడే, ఆర్.బాజీ,గిరి, హనుమంత రెడ్డి చంద్రమౌళి, కె. వెంకట్, సాతర్ల నరసింహారావు, మహమ్మద్ రఫీ, ఖాదర్ బాషా , సుభానిలు పాల్గొని స్వర్గీయ సుబ్బరాయుడు కుమారులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు ,సురేష్ కుమార్, రామ కృష్ణలను కలిసి సానుభూతి తెలిపారు. స్వర్గీయ సుబ్బరాయుడు కుమారుడు 93 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థి అయిన రామకృష్ణను కలిసి ప్రత్యేకంగా సానుభూతిని వ్యక్తం చేసారు.



# కేపీ నాగార్జునరెడ్డిని కలిసిన తెలంగాణ హెూంగార్డ్స్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంనికి చెందిన యువత దాదాపు 300ల మంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హెూంగార్డ్సుగా సెలెక్ట్ అయ్యి, 2014 తెలంగాణ విభజన తర్వాత చాలామంది తెలంగాణలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇటీవల మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరు సమన్వయ కర్త అయిన కేపీ నాగార్జున రెడ్డిని హెూంగార్డ్స్ కలవగా, వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డితో ఆ అంశంపై కేపీ నాగార్జునరెడ్డి చర్చించగా, సీఎం సానుకూలంగా స్పందించి, త్వరలోనే స్థానికత ఆధారంగా ఆంధ్రరాష్ట్రానికి వచ్చేలా హామీ ఇవ్వడం జరిగింది.



# మహిళలు ఏ రంగంలో తక్కువ కాదని నిరూపిస్తున్నారు: డా.మద్దాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకలు డా.మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. గురువారం చీమకుర్తిలోని మెప్మా కార్యాలయంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సంస్థ వ్యవస్థాపకులు డా.మద్దాళి



మాధవరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారన్నారు. మహిళలు అన్ని రంగాలల్లో రెట్టించిన ఉత్సాహంతో ముందుకుసాగాలని సూచించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చీమకుర్తి పట్టణ మహిళా సమైఖ్య అధ్యక్షురాలు దుడ్డు అంజమ్మ, యాసవరపు శారద, పూల రవణమ్మలను డా.మద్దాళి మాధవరావు ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి పట్టణ మెప్మా సిటి మిషన్ మేనేజరు సంపత్, డి.ఇ.ఓ.,ఆలూరి చిరంజీవి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని సిద్దవరం గ్రామంలో ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహాన్ని గురువారం జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు, బిజెపి జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాసన సరోజిని సందర్శించారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహ ప్రారంభోత్సవానికి 35000 చెక్కును విరాళంగా శాసనాల సరోజిని చేతుల మీదగా మండల అధ్యక్షులు కిలారి శ్రీనివాసరావుకు శిరసనగండ్ల శ్రీనివాసులు అందించారు. కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు పరమాత్మ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## దళితుల సమస్యలపై స్పందించిన తహసిల్దార్ మహమ్మద్ జియా

పొదిలి రూరల్ ,మేజర్ న్యూస్ : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో చోటు చేసుకున్న దళితుల స్మశాన వాటిక వివాదంపై తాసిల్దార్ మహమ్మద్ జియా స్పందించారు. గ్రామంలో నెలకొన్నసమస్య విషయంపై ఆ గ్రామ దళితులు తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన తాసిల్దార్ మహమ్మద్ జియా రెవిన్యూ సిబ్బందితో కలిసి వివాదాస్పద స్మశాన వాటిక ను పరిశీలించారు.ఉప్పలపాడు గ్రామ సర్వేనెంబర్ 56/1 గ్రామకంఠం కాగా, 56 బై రెండు సెటిల్మెంట్ పట్టా అయి ఉంది.అయితే గత కొన్ని ఏళ్లు గా దళితుల సదురు పట్టా భూమిని స్మశాన వాటికగా వాడుకుంటున్నారు.కాగా సదరు భూమికి సంబంధించిన పట్టాదారుల వారసులు స్మశాన వాటికకు అడ్డంకులు సృష్టించారు.ఈ విషయంపై తాసిల్దార్ మహమ్మద్ జియా ఇరు వర్గాలతో మాట్లాడి సున్నితంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఆయన వెంట సర్వేయర్ టి రాజు, ఇంచార్జ్ ఆర్ ఐ కిలారి సుబ్బారావు ఉన్నారు.



## ఉగ్ర గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేస్తా

### - వెలిగండ్ల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండు వెంగల్ రెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలోని ఆరు మండలాలలో విస్తృతంగా పర్యటించి ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని వెలిగండ్ల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కొండు వెంగల్ రెడ్డి అన్నారు. శుక్రవారం వెలిగండ్లలో ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ ఐదేళ్ల కాలంలో కనిగిరి నియోజకవర్గంలో ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని ముఖ్యంగా వెలిగండ్ల మండలంలో గన్నవరం బ్రిడ్జ్ నిర్మాణం పిల్లర్స్ వద్ద ఆగి దాదాపు 10 సంవత్సరాలుగా నిలిచిపోవటంతో గండ్లోపల్లి, చెన్నంపల్లి, గన్నవరం గ్రామస్తులు వర్షా కాలం లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పదేళ్లలో ఇద్దరు ఎమ్మెల్యేలు మారిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం బాధాకరమన్నారు. ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపన చేసి పిల్లర్స్ వరకు నిర్మాణం చేపట్టడం జరిగిందని మరలా ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తేనే ఆ బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందన్నారు. అంతేగాక మండలంలో సాగర్ మంచి నీటిని తీసుకొచ్చిన ఘనత ఉగ్ర నరసింహారెడ్డికే చెల్లిందన్నారు. మిగతా గ్రామాలకు కూడా నీటిని తీసుకురావటం ఆయన వల్లే సాధ్యమవుతుందన్నారు. ఈ నియోజకవర్గానికి ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన కోసం ఈ రెండు నెలల కాలం కష్టపడి ఆయన గెలుపుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, మండలం తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, బత్తుల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థికి సహాయం అందించిన అధ్యాపక బృందం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న నిడమానూరి యోగానంద్ అనే పేద విద్యార్థి కీళ్ల వ్యాధితో బాధపడుతున్నాడని తెలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర రావు, తోటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సహకారంతో 16 వేల రూపాయలు విరాళాల రూపంలో సేకరించి యోగానంద్ తల్లికి మందుల నిమిత్తం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె దాతలైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# యుగ పురుషుడు ఎన్టీఆర్ : అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

పంగులూరు, మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన యుగపురుషుడు ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కల్లంవారి పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కోట్లాదిమందికి ఆదర్శనీయుడై వెలుగొందారని, ఆయన ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. పేదల సంక్షేమంలో ఎన్టీఆర్ ఎందరికో స్ఫూర్తి అని తెలిపారు .పార్టీ స్థాపించిన 9నెలల్లో అధికారంలోకి వచ్చిన ఒకేఒక్కడు యుగపురుషుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని అన్నారు. మహిళకు ఆస్తిలో వాట కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనని, ఎన్టీఆర్ గారి ఆశయ సాధనకు మనమంతా కార్యోన్ముఖులై ముందుకు వెళ్ళాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బాలిన రామ సుబ్బారావు, రావూరి రమేష్ , కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కర్రీ వెంకట సుబ్బారావు, ఆదిరెడ్డి, భవనం సిద్ధారెడ్డి, అమర్తపూడి చిన్న పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## బాలకోటయ్యకు నివాళ్లు అర్పించిన ఇంటూరి నాగేశ్వరరావు

గుడ్లూరు మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం పాజర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉమ్మడిపోలు బాలకోటయ్య ఇటీవల మరణించారు. ఆయన స్వగృహంలో జరిగిన దశదినకర్మకు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై బాలకోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, పొట్టేల మురళి, చిత్తారి మల్లికార్జున, గద్దగుంట శ్రీనివాసులు, జాజుల కొండయ్య, రావుల రవి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ఏరియా హాస్పిటల్ లో మహిళా దినోత్సవం వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఏరియా హాస్పిటల్ నందు మహిళా దినోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ డా.శకుంతల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటలు పోటీల నందు గెలుపొందిన హాస్పిటల్ మహిళా సిబ్బందికి ఇంచార్జి సూపర్డెంట్ డా.ఇంద్రాణి బహుమతులు అందజేశారు.



## మీలో ఒకడిగా ఉంటా ... టీడీపీని గెలిపిద్దాం

పామూరు, మేజర్‌న్యూస్: మీలో ఒకడిగా ఉంటానని విజయాన్ని సాధిద్దాం అంటూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో పట్టణంలోని గోపాలపురం గ్రామంలోని 40 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఉగ్ర నరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉగ్ర మాట్లాడుతూ మనమంతా సమిష్టిగా ఉంటూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లి కనిగిరి కొండపైన టీడీపీ జెండా ఎగరవేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, డివి మనోహర్, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు) యిర్రి కోటిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, బద్దిపూడి మార్క్, ఆవుల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అన్నా కృష్ణ చైతన్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరి

కొనకనమిట్ల ,మేజర్‌న్యూస్: గిద్దలూరు శాసనసభ్యులు, వైకాపా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్యను వైకాపా జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఏలూరు సంజీవరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి కృష్ణ చైతన్యకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తన తండ్రి అన్నా వెంకట రాంబాబు గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట వైకాపా పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, నగర పంచాయతీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోగర వెంకటరావు, మండల సేవాదల అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ఉన్నారు.



## టిఆర్ఆర్‌లో మహిళ దినోత్సవం వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ ఒకప్పటి కాలంతో పోలిస్తే, ఇప్పుడు మహిళలు అని రంగాల్లో ముందంజలో ఉన్నారని, అభివృద్ధి పథంలో దూసుకు వెళుతున్నారని తెలియజేశారు. ఇటీవల పార్లమెంట్లో ప్రసంగించిన కడప, గవర్నమెంట్ కళాశాల విద్యార్థిని సమీరాను ఈ సందర్భంగా అభినందించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు మాట్లాడుతూ మన సమాజంలో త్వరలోనే మాతృస్వామ్య వ్యవస్థ నెలకొల్పబడే పరిస్థితులు కనిపిస్తున్నాయని స్త్రీలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ పోటీ పడుతున్నారని, ప్రశ్నించి పోరాడి తమ హక్కులను సాధించుకుంటున్నారని ఆశావహ దృక్పథాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ. ఏ.సీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్ బాబు,వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్ రావు ,షేక్ షానాజ్ బేగం,డాక్టర్ కొమ్మనబోయిన సుజాత, డాక్టర్ ఐ. అనూష,రామకృష్ణ,డాక్టర్ మహమ్మద్ మహబూబ్, డాక్టర్ మార్టిన్ లూథర్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మధుసూధన్ యాదవ్



కందుకూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కందుకూరు వైకాపా ఇన్‌చార్జ్, కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూధన్ యాదవ్‌శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరిగినకార్యక్రమంలో మహిళలు పాల్గొని మధుసూధన్‌యాదవ్ చేత కేక్ కట్ చేయించారు.

# బడుగు, బలహీన వర్గాలకు 'వైఎస్ఆర్ చేయూత'

నాలుగో విడత నిధులను విడుదల చేసిన సిఎం జగన్

లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందజేసిన కలెక్టర్ దినేష్‌కుమార్






ఒంగోలు, మేజర్‌న్యూస్: వై.ఎస్.ఆర్. చేయూత పథకం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలబడుతోందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ పథకం క్రింద అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో నేరుగా నిధులను జమ చేసే నాలుగో విడత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం అనకాపల్లి జిల్లా కశింకోటలో ప్రారంభించగా దీనికి అనుబంధంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రకాశం భవనంలో నిర్వహించారు. లబ్ధిదారులకు రూ. 185.34 కోట్ల విలువైన బ్యాంకు చెక్కును ఈ సందర్భంగా కలెక్టర్ అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 45 - 60 ఏళ్ల వయసుగల ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ మహిళలకు ఒక్కొక్కరికి నాలుగు విడతలలో కలిపి మొత్తం రూ.75 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. ప్రస్తుతం నాలుగో విడత క్రింద జిల్లాలో 98, 848 మంది లబ్ధిదారులకు రూ. 185.34 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. ఈ నాలుగేళ్లలో కలిపి మొత్తంగా జిల్లాలో రూ.670.21 కోట్ల ఆర్థిక సహాయం అర్హులు పొందినట్లు ఆయన వివరించారు. ఈ డబ్బులను సొంత అవసరాలకు కాకుండా రిటైల్, టెక్స్ టైల్స్, డైరీ, పశుపోషణ, పౌల్ట్రీ, ఆహార ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహించుకునేలా లబ్ధిదారులైన మహిళలకు జిల్లా యంత్రాంగం సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని మెరుగైన జీవనోపాధి దిశగా లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, వైష్ణవ కార్పొరేషన్ ఛైర్మన్ టి. మనోజ్, మేదర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ లలితా నాంచారమ్మ, ఏ.పి రాష్ట్ర టైలర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ఎస్.కె. సుభాన్బీ, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ జె. ఏడుకొండలు, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ ఎస్.సి.కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్. రవిబాబు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి రవి కుమార్, బి.సి. కార్పొరేషన్ ఈ.డి ధనలక్ష్మి, ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు : దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు, తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆ పరమశివుని ఆశీస్సులు, అందరి జీవితాలలో శాంతి, సంతోషాలు, శ్రేయస్సును తీసుకు రావాలని, భక్తిశ్రద్ధలతో శివరాత్రిని జరుపుకోవాలని భక్తులందరికీ ఈశ్వరకటాక్షం కలగాలని దామచర్ల జనార్ధన్ ఆకాంక్షించారు.

## మాగుంట రాఘవరెడ్డిని కలిసిన మలగా రమేష్ బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవ రెడ్డిని కలిసిన జనసేన పార్టీ 38వ డివిజన్ కార్పొరేటర్, ఒంగోలు జనసేన నగర అధ్యక్షులు మలగా రమేష్, నూకల బ్రహ్మనాయుడు, ఇర్ఫాన్, మణికుమార్, భూపతి రమేష్, గంధం నరేష్, హరి, ఈశ్వర్, పవన్ కళ్యాణ్, సాయి, హరీష్, శేషగిరిరావు, పోకల నరేంద్ర, జనసైనికులు పాల్గొన్నారు.

## వైసీపీకి రాష్ట్ర ప్రజలు వీడ్కోలు చెప్పబోతున్నారు

-మాజీ మంత్రి నక్కా ఆనందబాబు-



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అయిపోయిందని జగన్మోహన్ రెడ్డి పై పార్టీ శ్రేణులకు ఏమాత్రం నమ్మకం లేక పార్టీని వీడుతున్నారని, రానున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు వైసీపీకి వీడ్కోలు చెప్పనున్నారని మాజీ మంత్రి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు. బుధవారం రాత్రి వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వద్ద వైసీపీ నుంచి భారీ స్థాయిలో నక్కా ఆనంద్‌బాబు సమక్షంలో టిడిపిలో చేరారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేమూరు మురళీకృష్ణ,జంపని గ్రామానికి చెందిన నాదెండ్ల సురేష్‌ల ఆధ్వర్యంలో అనేకమంది టిడిపిలో చేరారు,ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు మార్కెట్‌యార్డ్ మాజీచైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు,అరాచక, అప్ప ప్రజాస్వామిక పాలనకు విసుగు చెందిన అనేక మంది వైసీపీని వీడుతున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని,గత తెలుగుదేశం ప్రభుత్వం లో వేసిన రోడ్లు తప్ప వైసిపి ప్రభుత్వం లో ఒక రోడ్డు కూడా వేయలేదన్నారు.సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వపాలనలో అన్నివర్గాలు అణచి వేయబడ్డాయని తెలియజేశారు. ఇటువంటి అరాచక పాలన అంతమొందిం చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆనంద బాబు తెలియజేశారు.పార్టీలో చేరిన వేమూరి మురళీకృష్ణ మాట్లాడుతూ వైసీపీలోకి వెళ్లి తాను తప్పు చేశానని రాష్ట్రంలో జరుగుతున్న ఇటువంటి అరాచక పాలన గతంలో ఎన్నడూ చూడలేదన్నారు.పార్టీలో కార్యకర్తలకు కనీస విలువ కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న ఎన్నికల్లో ఆనందబాబు విజయం కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, షేక్ హనీఫ్, అమ్మిశెట్టి కిషోర్, జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, శరత్ చంద్ర, గంటా స్వాతి, గవిని లక్ష్మీ దుర్గ, దోప్పలపూడి సుధాకర్, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, దాది సీతా రామయ్య, ఈగా రాందాసు, ఎల్లమాటి రాజు తదితరులు ఉన్నారు.

## టిడిపి గెలుపునకు కృషి చేయాలి

-సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-కొత్తపట్నం మండల నాయకులకు దామచర్ల దిశా నిర్దేశం





కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేయాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. గురువారం కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్‌లో మండలంలోని అన్ని గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలతో మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ విడివిడిగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ వచ్చే 50రోజులు మీరందరూ పార్టీ గెలుపు కోసం పని చేయాలని సూచించారు. గ్రామాలలో చిన్న చిన్న విబేధాలు పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. గత ప్రభుత్వంలో మనం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు ప్రతి ఒక్కరు కూడా వివరించాలని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఏంచేయబోతుందో చంద్ర బాబు సూపర్ సిక్స్ పథకాలు గురించి కూడా ప్రతి ఒక్కరు కార్యకర్త ప్రజలకు వివరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ద్వారాబాకుల శ్రీనివాసరెడ్డి, జంపని రామచంద్ర గౌడ్, నాలం నరసమ్మ, గ్యానం సుబ్బారావు, సింగిరి శ్రీను, బాలగాని వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచల వేడుకలో బిఎన్ విజయకుమార్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : తెలుగు పార్టీ నాయకుడి మేనల్లుడు పంచల వేడుకల్లో సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈదుమూడి గ్రామానికి చెందిన సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాచిన రామ అశోక్ మేనల్లుడు సాయి పంచల వేడుక కార్యక్రమం ఉప్పుగుండూరులోని కాపు కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ చిన్నారి సాయిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడాకా స్వాములు , మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, గొల్లపూడి సుబ్బారావు, మద్దినేని హరిబాబు, మండవ జయంతి బాబు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కాకర్ల లక్ష్మీ వరప్రసాద్ సీనియర్ నాయకులు గుమ్మడి సాయిబాబా, యూనిట్ ఇన్చార్జ్ కనగాల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్సన్, ఈదుమూడి మాజీ సర్పంచ్ ఆళ్ల ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుని కలిసిన గోరంట్ల రవికుమార్



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడ్ని గురువారం దర్శి టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం దర్శి నియోజకవర్గం రాజకీయ పరిస్థితులు పై చర్చించారు. దర్శి కూటమి గెలుపుకు కృషి చేయాలని, జగన్ అవాలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియచేయాలని అన్నారు. అనంతరం అచ్చెన్నాయుడ్ని గోరంట్ల రవికుమార్ సన్మానించారు.

# జిల్లాలో కాపులకు ఒక్క సీటూ కేటాయించకపోవడంపై కాపు సంఘాల ఆగ్రహం

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయ బలిజ సంఘం కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని, నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్స్ నందు, అభ్యర్థుల విజయ అవకాశాలను, శాసించగల కాపు ఓటర్లు, తమ మద్దతుపై పునరాలోచనలో పడుతున్నారు. ప్రకాశం జిల్లాలో, ఒంగోలు ఎంపీ పార్లమెంటరీ నియోజకవర్గ వర్గ పరిధిలో, ఏడు అసెంబ్లీ సెగ్మెంట్స్ ఉన్నాయి. అందులో ఎర్రగొండపాలెం కొండెపి ఎస్సి రిజర్వ్ నియోజకవర్గాలు కాగా, మిగిలిన ఐదు నియోజకవర్గాల్లో వైసిపి ఇప్పటికే తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. అందులో ఒక్క మార్కాపురం నియోజకవర్గం నుంచి అన్నా రాంబాబు వైశ్య సామాజిక వర్గానికి చెందిన వారు కాగా, మిగిలిన మార్కాపురం, దర్శి గిద్దలూరు, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు పోటీ చేస్తున్నారు. ఇక తెలుగుదేశం,జనసేన అసెంబ్లీ సెగ్మెంట్ ఉమ్మడి అభ్యర్థులుగా, నలుగురి పేర్లను ప్రకటించగా, అందులో ఎర్రగొండపాలెం, కొండెపి రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు పోగా, మిగిలిన ఒంగోలు, కనిగిరి లకు కాపుయేతర అభ్యర్థులను ప్రకటించారు. ఇక అభ్యర్థులను ప్రకటించవలసిన దర్శి, గిద్దలూరు, మార్కాపురం



నియోజకవర్గాలలో, ప్రచారంలో ఉన్న వార్తల ప్రకారం, మార్కాపురం, రెడ్డి సామాజిక వర్గానికి, దర్శి, కమ్మ సామాజిక వర్గానికి కేటా యించే అవకాశాలున్నట్లు సమాచార ముంది. ఇక మిగిలిన గిద్దలూరు నియోజ కవర్గం నుంచి, తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా, మాజీ శాసనసభ్యులు, ముత్తుముల.అశోక్ రెడ్డి, ప్రకాశం జిల్లా కాపునాడు కన్వీనర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు పోటీ పడుతున్నారు. ఈ పరిస్థితులన్నిటిని విశ్లేషిస్తే, ఒక్క గిద్దలూరు నియోజకవర్గంలో మాత్రమే, కాపులకు సీటు కేటాయించే అవకాశం మిగిలి ఉందని కాపు నేతలు అంటున్నారు. గిద్దలూరు నియోజక వర్గం నుండి కాపులకు సీటు కేటాయించకపోతే జిల్లాలోని కాపు సంఘాలన్నీ సమావేశమై ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఒంగోలు, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి అసెంబ్లీ సెగ్మెంట్స్ నుంచి, బలమైన కాపు నేతలను, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా రంగం లోకి దించేందుకు కార్యాచరణ రూపొందించుకుంటామని కాపు నేతలు హెచ్చరిస్తున్నారు. సంఘం అధ్యక్షుడు కాసుల. పాండు, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ కోశాధికారి తోట. కోటేశ్వరరావు, మామిళ్ళ. చంద్రశేఖర్, కసెట్టి. సాయి ఓ సి హెచ్. నరసింహులు, మొలకపురి. వెంకటేశ్వర్లు, సూరే ప్రసాద్, దండే నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆనందాశ్రమం భక్తకోటికి ముక్తి మార్గం

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండలోని నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో వెలసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయాలు భక్తుల కొర్కెలు తీర్చే కొంగుబంగారంలా ప్రసిద్ధిగాంచినవి. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలను అందంగా అలంకరించారు నరసింహనా యునిపల్లె గ్రామానికి చెందిన బ్రహ్మంగారి భక్తుడు కాకర్ల భైరవనంద స్వామి 2011లో ఆనంద ఆశ్రమానికి శంకుస్థాపన చేశారు. నిరాశ్రయులకు అనాధలకు ఆశ్రయం





కల్పించి వారి పాలిట ఆశ్రమాన్ని అమ్మఒడిగా మార్చారు దాతల సహకారంతో 2015లో ఆశ్రమ ఆవరణలో శ్రీ గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మించి ప్రతిష్ఠ కార్యక్రమం ఎంతో ఆర్భాటంగా నిర్వహించారు. అలాగే 2021లో శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయం నిర్మించి ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అప్పటినుంచి ఇప్పటివరకు భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంలా దేవాలయాల్లో విరజిల్లుతున్నాయి. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి శివ స్వామి భవాని స్వామి వీరబ్రహ్మేంద్రస్వామి వారి తదితర మాలలు ధరించిన స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. స్వాములకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆశ్రమ ఆవరణలో దాతల సహకారంతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మాల ధరించిన స్వాములు భక్తులు ఏకాగ్రతతో పూజలు చేసుకునేందుకు ధ్యాన మందిరం ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఎందరో ప్రయాణికులు భక్తులు స్వాములు ధ్యాన మందిరానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో ధ్యానం చేసుకుంటారు. అలాగే ఆశ్రమ ఆవరణలో జన్మనక్షత్ర దోషాలు శని గ్రహ దోషాలు ఉంటే నవగ్రహాలకు శాంతి హెూమాలు పూజలు నిర్వహిస్తే వారి దోషాలు పోతాయని ప్రగాఢ నమ్మకం భక్తుల సౌకర్యార్థం ఆశ్రమ ఆవరణలో నవగ్రహ మండపం కూడా ఏర్పాటు చేశారు ఈ మండపంలో ప్రతిరోజు శాంతి పూజలు హెూమాలు నిర్వహించుకుని వారి దోషాలు తొలగించుకొని వెళ్తున్నారు.

**ప్రయాణికుల అండ ఆంజనేయ స్వామి.....**



దాతల సహకారంతో ఆశ్రమ ఆవరణ సమీపంలోని ప్రధాన రహదారి ప్రక్కన 33 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎటువంటి ప్రమాదాలు లేకుండా ప్రయాణికులు గమ్యస్థానాలు చేరేందుకు తమ ప్రయాణంలో అభయాంజనేయ స్వామి నిత్యం అండగా ఉంటారని ప్రజల విశ్వాసం గో సంరక్షణ చేపట్టేందుకు ఆశ్రమ ఆవరణలో గోశాల నిర్మించి గోవులను సంరక్షిస్తూ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఆశ్రమంలో గణపతి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఈశ్వరి దేవి సిద్ధ మూర్తి నంది సీతా సమేత రామ లక్ష్మణ, అభయాంజనేయ స్వామి, కాశినాయన, సుబ్రహ్మణ్యేశ్వర, పోలేరమ్మ, పోతురాజు నవగ్రహ దేవతామూర్తులు కొలువుదీరి ఉన్నారు. భక్తుల రాకపోకలు పెరగడంతో ఈ ప్రాంతంలో ప్రతిరోజు పండుగ వాతావరణం కనిపిస్తుంది వచ్చేటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని దేవాలయానికి వచ్చేటువంటి భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



**దాతల సహకారం మరువలేనిది.......**

ఆనందాశ్రమం శంకుస్థాపన చేసినప్పటి నుంచి ఇప్పటివరకు దాతలు సహకారం మరువలేనిది అని వారి సహాయ సహకారాలతో ఆశ్రమం దేవాలయాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

# ప్రమాదాల నివారణపై అవగాహన

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రోత్ సెంటర్లో స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో గురువారం ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా



ఎదుర్కోవాలో ఆయా ఫ్యాక్టరీల యజమానులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, మాక్ డ్రిల్ నోడల్ ఆఫీసర్ పరమేశ్వరరావు, ఆర్డీవో, ఇన్సిడెంట్ కంట్రోల్ కమాండెంట్ విశ్వేశ్వరరావు,



డాక్టర్ ఆనంద్ మోహన్, ఐలా కమిషనర్ సత్యనారాయణ, ఒంగోలు రూరల్ సీఐ అజయ్ కుమార్, ఎస్సై మహేష్, వివిధ ఫ్యాక్టరీల యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.జ్యోత్స్న తేజ రామిశెట్టి, ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ ఆర్జిన్ పాల్గొని మహిళలు, విద్యార్థినిలకు తమ విలువైన సందేశాన్ని అందచేశారు. అదే విధ:గా మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజులో 30 నిమిషాలు వ్యాయామం లేదా



వాకింగ్ తదితరవి చేయాలన్నారు. విద్యార్థినీలకు పలు రకాల క్రీడలను నిర్వహించి గెలుపొందిన మహిళా సిబ్బంది, విద్యార్థినిలకు షీల్డ్‌లను అందచేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, అడ్మిషన్ డైరెక్టర్ డా.వీరాంజనేయులు, ఏఓ యం.రమణబాబు, డీన్ రూపా ఆకాశ్, డీన్ అకడమిక్ అప్పారావు, డా.చైతన్య, ఎన్.వైష్ణవి, మహిళా సిబ్బంది, కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# అర్హత ఆయాలకు ప్రమోషన్స్ ఇవ్వాలి

**- లేకుంటే 11 నుండి నిరాహార దీక్షలు**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: అర్హత ఉన్న ఆయాలకు ప్రమోషన్స్ ఇవ్వాలని లేకపోతే ఈనెల 11 నుండి నిరాహార దీక్షలు చేస్తామని మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు జయప్రద, ధనలక్ష్మి తెలిపారు. ఈ మేరకు గురువారం మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసు యు.డి.సి.గాలిక్‌కు వినత పత్రం అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దిపాడు ఐసిడిఎస్ పరిధిలోని సంతనూతలపాడు మండలం బొడ్డపాటివారిపాలెం, మద్దిపాడు మండలం నేలటూరు-1 అంగన్వాడి సెంటర్లలో పనిచేస్తున్న హెల్పర్లకు ప్రమోషన్స్ ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని లేనిపక్షంలో ఈనెల 11వ తేదీ నుండి అంగన్వాడి ఐసిడిఎస్ ఆఫీసు వద్ద నిరాహార దీక్షలు చేపడుతామని వారు స్పష్టం చేశారు.

# ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: నిర్బంధ విద్యాహక్కు చట్ట ప్రకారం 2024-25 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి ప్రవేశానికి ఈనెల 5వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల విద్యాశాఖ అధికారి బి నాగేంద్ర వదన్ గురువారం తెలిపారు ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతిలో పేదలు అనాధలు దివ్యాంగులు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన తరగతులకు



చెందిన విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. జరుగుమల్లి మండలంలో మొత్తం రెండు ప్రైవేటు పాఠశాలలో అందులో ఒకటి సహస్ర పాఠశాల మరొకటి ఎన్నార్ పాఠశాల ప్రవేశం కల్పిస్తారు. ఈ పాఠశాలలో గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని గ్రామ వార్డు సచివాలయాలు నెట్టు సెంటర్ మీసేవ సెంటర్లో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ద్వారా దరఖాస్తులు సంప్రదించవచ్చని ఎంఈఓ తెలిపారు.

# మహాశివరాత్రి శుభాకాంక్షలు

**- గంటా రమణయ్య**

పామూరు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వైకాపా మండల నాయకులు ప్రముఖ రియల్టర్ గంటా రమణయ్య మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.శివుని అనుగ్రహంతో ప్రభుత్వ పాలన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అద్భుతంగా అందుతున్నాయని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన దిగ్విజయంగా కొనసాగాలని మహ శివుని మనసారా వేడుకుంటున్నానని గంటా రమణయ్య తెలిపారు.



## గర్భిణీలకు, బాలింతలకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: అన్నింటిలో సగభాగమైన మహిళలు సమాజం అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించారు. ముందుగా వివిధ ఆటపాటలలో పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తదుపరి మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు. సమాజం, కుటుంబ వ్యవస్థలో మహిళల నిర్వహణ, బాధ్యత, తెలివితేటల పరిమాణం వర్ణించలేనిదని జిల్లా కలెక్టర్ అన్నారు. సమాజం ముందుకు వెళ్లడానికి మహిళలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రతి పురుషునికి అన్ని దశలలో తోడుగా ఉండి సమాజాన్ని నడిపించే శక్తిగా మహిళలు నిలిచారన్నారు. తల్లి, సోదరి, భార్య, ఉద్యోగ బాధ్యతలలోనూ వారి



సహకారం అమోఘం అన్నారు. పురుషుడి జీవితంలో సగభాగం మహిళలు అనడం కంటే అధికమేనని ఆయన అభివర్ణించారు. మహిళలు లేని సమాజం ఊహించడానికి కూడా కష్టమేనన్నారు. ఒకే సమయంలో ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ నిర్వహణ మహిళలకే సాధ్యమన్నారు. మహిళలే అన్ని రంగాలలో రాణిస్తూ విభిన్న ప్రతిభను చాటుకుంటున్నారని ప్రశంసించారు. ప్రతి పురుషునికి జీవితకాలం తోడుగా ఉండేది భార్య రూపంలో మహిళేనని వివరించారు. గర్భిణులు, బాలింతలకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపులు ఇస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. మహిళా ఉద్యోగినులు తాము పని చేసే చోట ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ నేరుగా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమాజం మరింత ముందుకు వెళ్లాలంటే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు జి.రవీందర్, హేలా షారోన్, మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా, డిఐపీఆర్ఓ సహాయ సంచాలకురాలు కె. సుభాషిణి, ఏపీఎంఐపీ పీడీ వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మంచి ఫలితాలు సాధించాలి



పామూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కోటిరెడ్డి అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.రామచంద్రారెడ్డి, పి. కోటేశ్వరరావు, అనంత నాగలక్ష్మి, ఎన్.జనార్ధన రావు, వై.శివ నాగరాజు, మధుసూదనరావు, పద్మ, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు వి.లక్ష్మి, కార్యదర్శి సువర్ణ, పద్మ, స్వర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిమెంట్ రహదారి పనులు ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో స్థానిక ప్రధానరహదారి లక్ష్మీనరసింహ మోటార్స్ పక్కవీధిలో పంచాయితీ నిధులతో చేపట్టిన సిమెంట్ రహదారి నిర్మాణం పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు రహదారి పనులను పరిశీలించి నిర్మాణ పనులను నాణ్యతాయుతంగా చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, బండారు వెంకట్రామయ్య, వెంకటాద్రి, శేఖర్ ఉన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ అనారోగ్యంతో మృతి



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణపవరం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జాలాది మధుబాబు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని ఎంపీపీ యారం వనజ ,డ్వామా ఎం న్ డి వై.పిచ్చిరెడ్డి ,ఏ పి ఓ మహేష్ ,కంప్యూటర్ ఆపరేటర్ మురళి ,టెక్నికల్ అసిస్టెంట్ శివయ్య ,సుధాకర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ లు బి.రాంబాబు, వాసుదేవరావు ,వేణు కుమార్ ,సాయి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకం కింద రావలసిన ప్రభుత్వ సాయం అందిస్తామన్నారు.

## బాపట్లలో భారీగా గంజాయి పట్టివేత



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని సబ్ అధికారుల బాపట్ల శివారులోని బైపాస్ రోడ్డు మీద తనిఖీ నిర్వహించి 17 బస్తాలు లోని 457 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నరు. ఈ సందర్భంగా డిఎస్ఓ నరసింహారావు మాట్లాడుతూ రాజమండ్రీ నుండి ఐచర్ లారీలో 17 బస్తాల గంజాయి సుమారుగా 457 కేజీలు గంజాయి తరలిస్తుండగా వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా గంజాయి పట్టుబడిందని ఈ గంజాయి తరలిస్తున్న ఐచర్ లారీలు మరియు మారుతి షిఫ్ట్ కారును ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని అన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరూ ఆట పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తదుపరి జరిగిన కార్యక్రమములో మండల సమైక్య అధ్యక్షురాలు గాలి కరుణ మాట్లాడుతూ మహిళలు అందరూ ఆర్థికంగా ముందుకు నడవడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని ఆమె తెలియ జేశారు. తదుపరి బాపట్ల మండల సమైక్య ఎ పి యం సురేష్ మాట్లాడుతూ మహిళలకు మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలియజేసి మహిళా ఉన్నతి కోసం పెట్టుబడి పెడదాం. పురోగతిని వేగవం తం చేద్దాం.అనే అంతర్జాతీయ స్లొగనును ఆచరణలోకి తీసుకుందామని దీనికి అందరం కట్టుబడి ఉందామని ఆయన అన్నారు. అందులోని భాగంగా మండల సమైక్య సిబ్బంది మండల సమైక్య అధ్యక్షురాలు గాలి కరుణను, ఆయమ్మ చెంచురావమ్మ, సీసీ సుమలత, అకౌంటెంట్ యమునను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి సి లు రత్న రాజు,ప్రకాష్, వెంకట శివరాం ప్రసాద్,మరియు వి ఓ ఎ లు మరియు గ్రామ సంఘాల అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు,జడ్పిటిసి తిరువీధులు ఉదయ భాస్కరి బాలాజీ ల ఆధ్వర్యంలో దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎంపీడీవో జిబివి మల్లికార్జునరావు మండల సమైక్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి ఏబీఎన్ గుడిమెట్ల శ్రీమన్నారాయణలు పాల్గొనగా ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ మదర్ థెరీసా యొక్క సేవ గుణం గురించి ఝాన్సీ లక్ష్మీబాయి యొక్క ధైర్య సాహసాలు గురించి వివరించడం జరిగింది.జడ్పీటీసీ తిరువీధులు ఉదయ భాస్కరి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ గురించి ప్రభు త్వం మహిళలకు ఇస్తున్న అవకాశాల గురించి వివరించడం జరిగింది.ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలకు సమాన వేతనాలు మరియు మహిళ ప్రాధాన్యత మహిళల హక్కుల గురించి వివరించడం జరిగింది.తదనంతరం ఎంపీపీ,జడ్పి టిసి,ఎంపీడీవో, ఎంఎస్ అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి,కౌతరపు పద్మావతి,సిసి రజిని, ఎం ఎస్ ఏ బి శిరీష పంచాయతీ కార్యదర్శులు అంచ శ్రీదేవి,అనురాధ, పుష్పలత, మండే శివ పార్వతి,డోల ఇంద్ర, కొనకాల ఉషా రాణి,భాగ్యలక్ష్మి మహిళా పోలీస్ స్వాతి, ఏఎన్ఎం కుమారి, మండల సమైక్య కోశాధికారి శ్రీదేవి ఆధ్వ ర్యంలో ఏపీఎం శ్రీమన్నారాయణ అధ్యక్షతన అందరిని సన్మానించి బహుమతులు అందజేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్య క్రమంలో వైయస్సార్ క్రాంతి పదం వివోఏలు మండల సమై క్య ఈసీ సభ్యులు సచివాలయం మరియు గ్రామస్తులు మండల స్థాయి ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.సిసి దాసరి యోహాను ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో...



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో మండల సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ యారం వనజ పాల్గొన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక మహిళ ధైర్యంగా అన్ని రంగాల్లో ముందడుగు వేసి ఆర్థికంగా ,సామాజికంగా ,రాజకీయంగా, ఎదగాలన్నారు.మహిళ వారి యొక్క పిల్లల్ని వృద్ధిలోకి తీసుకురావడం కోసం కృషి చేయాలన్నారు. ఈ.వో.పీ.ఆర్డి అమర్తలూరు ఎలీషా బాబు మాట్లాడుతూ ప్రతి ఒక మహిళా కూడా స్వేచ్ఛగా జీవించాలని వారి యొక్క హక్కులు, విధులు సాధించుకుంటూ స్వశక్తితో ప్రతి ఒక్క మహిళ కూడా అని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ , సూపర్డెంట్ ఫైజుద్దీన్, ఎం.ఈ.ఓ విజశ్రీ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమేల్లేశ్వరి,సి సి పూర్ణచంద్రరావు, వి.వో .ఏలు మార్తమ్మ, రాజ్యలక్ష్మి ,నసీమ, నూరా, రమాదేవి అలాగే డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీతోనే మా భవిష్యత్తు



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ బాపట్ల మండలం, ముత్తాయపాలెం, పల్లెపాలెంకు చెందిన 4గురు వైసీపీ కార్యకర్తలు ముత్తయ్యపాలెం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగు దేశం పార్టీ కండువాలు చెప్పుకొని పార్టీలోకి చేరారు.

## సిద్ధం సభకు సిద్ధం చేయాలి



కర్లపాలెం ,మేజర్ న్యూస్ .ఈనెల 10 న మెదరమెట్ల లో జరిగే సిద్ధం సభకు ప్రజలను సిద్ధం చేయాలని వైసిపి పార్టీ జిల్లా కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్ అన్నారు.కర్లపాలెం సచివాలయంలో వాలేంటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమానంద కుమార్ మాట్లాడుతూ కర్లపాలెం మండలం నుంచి సిద్ధం సభకు వెళ్లేందుకు 130 బస్సులు ఏర్పాటు చేయగా కర్లపాలెం పంచాయతీ కి 30 బస్సులు కేటాయించామన్నారు.ఒక్కో వాలేంటర్ 20 మందిని పంపాల్సి ఉంటుందన్నారు.అందరం కలిసి సిద్ధం సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి ,వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు యల్లవుల ఏడుకొండలు ,మండల కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు తాజ్ ,ఎంపీటీసీ అసిఫ్ ,పందరబోయిన సుబ్బారావు ,అట్ల నాగేశ్వరరెడ్డి ,జిలాని ,శంషీర్, వాలేంటర్లు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: వేసవికాలం దృష్ట్యా కనిగిరి మండలంలో తీవ్ర త్రాగునీటి ఎద్దడి నెలకొందని మంచినీటి పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని కనిగిరి జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి అధికారులను కోరారు. గురువారం జడ్పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశం ఒంగోలులో జరిగింది. ఈ సంధర్భంగా జడ్పిటీసి కస్తూరిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి మండలంలో సరైన వర్షాలు కురవక బోర్లలో భూగర్భ జలాలు అడుగంటాయని ప్రజలు నీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి డీప్ బోర్లు వేయడంతోపాటు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసి ఆదుకోవాలని కోరారు.



## ముత్తుముల సమక్షంలో మాజీ కౌన్సిలర్ అల్తాఫ్ చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 12వ వార్డులో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో మాజీ కౌన్సిలర్ షేక్ అల్తాఫ్ హుస్సేన్



ముస్లిం మైనార్టీ కుటుంబ సభ్యులతో సహా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో టిడిపి జనసేనల ఉమ్మడి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తురిమెళ్ల గ్రామంలో వైసీపీకి భారీ షాక్

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని తురిమెల్ల గ్రామంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ ఆధ్వర్యంలో 100 ముస్లిం మైనారిటీ కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.

**ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 100 మైనార్టీ కుటుంబాలు.........**

కంభం మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో స్థానిక సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ , షేక్ రసూల్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 100 మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికీ అశోక్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీ సోదరులంతా టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన షేక్ గద్దర్, తంగేళ్ళ, మౌలాలి,



లాలు హుస్సేన్, లాలిమామ్, గోపానిపల్లి ఖాసీంవలి, అక్బర్, మహబూబ్, బషీర్ షేక్ మహమ్మద్ రఫీ, నీరుకట్టు మాబు, నెమీలయ్య, హుస్సేన్, అరవీటికోట ఖాసీంవలి, సుభాని, నీరుకట్టు నన్నే, నడిపి మస్తాన్, పెద్ద మౌలాలి, భేగం, అంబవరం ఖాసీంబి, గోపానిపల్లి ఖాసీంబి, ఖాసీం, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులు రాణించాలి

### - బిసి సెల్ అధ్యక్షులు బాల నారాయణ యాదవ్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఏ ఊరిలో లేని రోజుల్లో వాలిచర్ల గ్రామంలో హైస్కూల్ స్థాపించడం జరిగిందని మండలం మొత్తం మన గ్రామానికి వచ్చి చదువుకొని వెళ్లేవారని మన గ్రామంలో నీ పాఠశాలలో చదివిన వారు ఎంతో మంది ప్రయోజకులు అయ్యారని



విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ -భవిష్యత్ గ్యారెంటీలో

## జయంత్ బాబు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచవారిపాలెం గ్రామంలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యరి విజయ్ కుమార్



పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకువెళ్లిందని, అప్పులమయం చేసిందని, నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచారని, ఆడపడుచులకు రక్షణ లేకుండా చేశారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద, మళ్లీ మా బతుకులు బాగుపడవు అని విజయ్ కుమార్ వద్ద ఆవేదన వెళ్ళబుచుకున్నారు. ఈ సందర్భంగా బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ తొందర్లోనే ఈ సైకో ప్రభుత్వం, అరాచక ప్రభుత్వం, మాఫియా ప్రభుత్వం పోతుందని, రామరాజ్యం ఏర్పడుతుందని, మీరందరూ సహకరించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన నన్ను సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. మన తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండల జయంత్ బాబు, అడకా స్వాములు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు అడ్డాల ఫణి, రైతు అధ్యక్షులు రావి ఉమామహేశ్వరరావు, స్వయంపు శ్రీను, రావి శ్రీను, ఎద్దు సురేష్, సుదర్శ వెంకట్రావు, కూచిపూడి నాగభూషణం, కూచిపూడి వెంగయ్య , కూచిపూడి కృపారావు, కూచిపూడి డేవిడ్, సీతారాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ గోపి చంద్, దొడ్డవరప్పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ముల్లూరి మురళి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పాఠశాల అభివృద్ధికి దాతలు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరీ నారాయణ స్వామి కోరారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో పాఠశాల వార్షికోత్సవ ము గురువారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. గ్రామానికి చెందిన



గంగినేని శ్రీనివాసరావు, కోటయ్య, చిరంజీవి లు 30వేల రూపాయలు తో చదువుల తల్లి సరస్వతి దేవిగ్రహాన్ని ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం అరుణ కుమారి, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, యం.ఈ.ఓ వెంకటేశ్వర్లు, మండలపు పూర్ణయ్య, గూడూరి వెంకటరావు, మేడికొండ రామాంజనేయులు మేదరమెట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నందనవనం జిల్లా పరిషత్ పాఠశాలకు మంచి పేరు తేవాలి

### - ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందనవనం ఎంపీటీసీ సూరి శెట్టి నారాయణస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు పెద్దపీట వేసి నాడు నేడు కార్యక్రమాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవాడు ఇంగ్లీషు చదవాలనే లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి





పథంలో నడిపిస్తున్నాడని మన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యారంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నెంబర్ వన్ స్థానానికి వచ్చిందని ప్రతి ఒక్కరూ సమయం వృధా చేయకుండా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీతారాంపురం ముప్పలపాడు హనుమంతునిపాడు మహమ్మదాపురం గొల్లపల్లి నందనవనం గ్రామాల్లోని పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్నత శిఖరాలను ఎదిగిన వారు చాలామంది ఉన్నారని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవిస్తూ గురువులు చెప్పిన



మాట విని మంచి ప్రయోజకులు కావాలని అన్నారు. అలాగే విద్య తో పాటు క్రీడారంగంలో రాణించాలని మన గ్రామానికి మన మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, కోటపాటి శేషయ్య, ఘోర వెంకటరంగయ్య, దరిశనం హనుమారెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, సానికొమ్మ వెంకటేశ్వర రెడ్డి, షేక్ జిలాని, సర్పంచి సానికొమ్ము బ్రహ్మా రెడ్డి, పెనుమాల బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

### - జాబ్ మేళాలో మంత్రి ఆదిమూలపు సురేష్

కొండపి, మేజర్‌న్యూస్: జీవితంలో ఒక ఛాన్స్ కోసం ఎదురు చూసే యువతరానికి దొరికిన అవకాశంతో .. ఎం చుకున్న గమ్యం వైపు నడిపించాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, కొండపి వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం స్థానికసాయి





సీతారామ కల్యాణ మండపంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జీవితం లో ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని యువత ముందుకు నడవల్లన్నారు. ప్రపంచం తో పోటీ పడే సత్తా మన దేశ యువత లో ఉందన్నారు. మన దేశ మేధాశక్తి తో తయారైనా రూపుదిద్దుకున్న ఎన్నో శాస్త్ర ప్రయోగలను చూసి అగ్రరాజ్యాలు ముక్కున వేలేసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. అటువంటి శాస్త్రవేతలు ఈ నేల పైనే పుట్టారని చెప్పారు. ఆ స్ఫూర్తి ని పునికి పుచ్చుకొని, ఎంపికైనా ఉద్యోగం లో చేరి అంచెలంచెలు గా ఎదగాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్సంజ్, సీడాప్ సంయుక్త సంస్థల



ఆధ్వర్యంలో జాబ్ మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి 50 కంపెనీ ల నుంచి ప్రతినిధులు హజరయారు. 10వ తరగతి నుంచి డిగ్రీ, పి.జి, బీ. టెక్, తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యావంతులైన నిరుద్యోగులు జిల్లా నలుమూలల నుంచి, కార్యక్రమానికి హాజరయారు. వారిలో 309 మంది వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపికయారు. ఎంపికయిన వారికి నియామక పత్రాలు అందించారు. మరి కొందరు వివిధ రకాల సంస్థ లలో పని చేసేందుకు శిక్షణ కు ఎంపికయారు. వారికి శిక్షణ అనంతరం ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పనధికారి టీ. భరద్వాజ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె. రవితేజ, తహసీల్దార్ కిరణ్ కుమార్, మండలంలోని వివిధ శాఖల అధికారులు, రాష్ట్ర వైసీపీ సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, నాయకులు అరికట్ల కోటిలింగయ్య, జి.మురళి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి పరిశీలన

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: స్వయంభుగా వెలసిన శ్రీ మత్ బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారాలను దర్శించవచ్చిన జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా దర్శి పోలీస్ డివిజనల్ అధికారి అశోక్ వర్ధన్ రెడ్డి త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ఎస్సై సాంబశివయ్యలు ఎస్పీ పరమేశ్వర రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి పూల బొకే ను అందించారు. సందర్భంగా తనను కలిసిన విలేకరులతో



ఎస్పీ మాట్లాడుతూ ఈ దేవాలయానికి వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలపై ప్రశ్నించగా భక్తులకు రవాణాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు పోలీసు సిబ్బంది నియమించామని ఇంకా ఏదైనా అవసరమైతే సిబ్బంది నియమించి భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రత ఏర్పాట్లు చూడాలని డీఎస్పీ, సిఐలను ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశించారు. అనంతరం ఉభయ దేవాలయలను దర్శించేందుకు ఆయన వెళ్లారు.

## ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

- కదిరి బాబురావు, దద్దాల నారాయణ





కనిగిరి, మేజర్‌న్యూస్: మహా శివ రాత్రి పండుగ సంధర్భంగా కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కనిగిరి వైకాపా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతి పరమేశ్వరుల ఆశీస్సులతో కనిగిరి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 10న 'సిద్ధం' సభను విజయవంతం చేయండి





జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 10న మేదరమెట్ల వద్ద జరిగే సిద్ధం సభకు కొండపి నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో పాల్గొనేలా సమాయత్తం చేసేందుకు సింగరాయకొండలోని గంజివారి కల్యాణ మండపంలో సన్నాహక సమావేశం జరిగింది. ఇందులో కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని మాట్లాడుతూ పొత్తులతో పోరాడే టీడీపీ కూటమిని ఓడించేందుకు సిద్ధం, కుట్రలు కుతంత్రాలను ప్రజల్లో వివరించి మా నమ్మకం జగనే అని చెప్పేందుకు సిద్ధం, మళ్ళీ జగనన్నను సీఎంగా చేసేందుకు కొండపిలో వైసీపీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధం, ఎన్నికల్లో పోరాడేందుకు నేను మీ వెంట ఉంటా... మీరు ప్రతి ఒక్కరూ ధైర్యంగా అడుగేసేందుకు సిద్ధం, ఎప్పుడు గుర్తు రాని ప్రజలు ఇప్పుడు గుర్తుకు వచ్చి టీడీపీ వాళ్ళు ఇళ్లవెంబడి తిరగటం మొదలెట్టారు. ఎన్ని జెండాలు కలిసినా మనం మోసే ఒకే ఒక్క జెండా వైసీపీ జెండా. పవన్ కళ్యాణ్ ఎక్కడ పోటీ చేయాలో తెలుసుకోలేని పరిస్థితిలో పడ్డాడు. అధికారంలోకి రాకముందే టీడీపీ పదవులు పంపకాలు చేసుకుంటుంది. మేము సిద్ధం అని పేరు పెడితే... టీడీపీ వాళ్ళు కూడ మేము దేనికైనా సిద్ధం అని బోర్డులు పెట్టుకుంటున్నారు. ఎప్పుడూ కాపీ కొట్టడం తప్ప స్వతహాగా మేము ఇది చేస్తాం అని చెప్పే ధైర్యం టీడీపీకి లేదు.

## స్వచ్ఛమైన పరిపాలన అందిస్తా ఒక్కసారి అవకాశం ఇవ్వండి: వేగేశన



బాపట్ల రూరల్ , మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ముత్తాయ పాలెం గ్రామం, పల్లెపాలెంలో ముత్తయ్యపాలెం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. శ్రీ అభయాంజనేస్వామి దేవాలయం వద్ద టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి ర్యాలీ గా సభా ప్రాంగణం కు చేరుకున్నారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి తనను ఎమ్మెల్యే గెలిపిస్తే ఒక మంచి వ్యక్తికి ఓటు వేశారనే విధంగా కృషి చేస్తానని అన్నారు.ఇంటింటికీ తెలుగుదేశం మీ మాట నా బాట కార్యక్రమం లో భాగంగా బాపట్ల నియోజకవర్గంలో 2700 కిలోమీటర్లు నడిచా, ప్రతి కుటుంబం ను పలకరించా నన్నారు.అవినీతి, లంచాలకు తావులేకుండ పనిచేస్తా మీ చేత శభాష్ నరేంద్ర వర్మ అనిపించుకుంటా.ఈ కార్యక్రమ ంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జననం నీవే.. గమనం నీవే.. సృష్టివి నీవే.. కర్తవు నీవే..



బాపట్ల, మేజర్‌న్యూస్: జననం నీవే.. గమనం నీవే.. సృష్టివి నీవే.. కర్తవు నీవే.. విధాతకు నీవే కర్మము నీవే.. జగమంతా నీవే. ఓ మహిళా నీకు వందనం.. ఈనెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అందిస్తున్న అందిస్తున్న ప్రత్యేక వార్తా కథనం.. సరిగ్గా 157 సంవత్సరాల క్రితం ప్రపంచంలో మొట్టమొదటిసారిగా మహిళలు విధులు బహిష్కరించిన రోజు. తమ హక్కుల సాధన కోసం తమకు జరుగుతున్న అన్యాయంపై గళం విప్పి చరిత్ర సృష్టించారు. అమెరికాలోని న్యూయార్క్ లో ఈ సంఘటన జరిగింది. 1977 డిసెంబర్ లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. జననం నుండి మరణం వరకు మహిళలు వివక్షకు గురవుతూనే ఉన్నారు. ఎన్ని చట్టాలు చేసినా మహిళల జీవితాల్లో మాత్రం పూర్తిస్థాయిలో మార్పులు రావటం లేదు. స్త్రీలు తమ నిర్ణయాలు కూడా తాము తీసుకోలేకపోతున్నారు. బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో కుమారుడి నియంత్రణలో ఉండాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఇలా అన్ని విధాలుగా మహిళ వివక్షకు గురవుతోంది. స్త్రీలు పాలించి పెంచిన వాళ్లే వాళ్ళని విభజించి పాలించడం నిజంగా దురదృష్టకరం అనే చెప్పాలి. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చట్టాలు చేయాలి. అప్పుడే మహిళలకు నిజమైన సార్థకత చేకూరుతుంది. భౌతిక వనరులు, మానవ వనరులు, ఆర్థిక వనరులు, మేధో సంబంధం వనరులు సంపూర్ణంగా ఉండాలి. ప్రతి మహిళ తనకు తాను సొంతంగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఉండాలి. విద్య, వైద్యం, వివాహం, ఆరోగ్యం, ఆర్థిక ,రాజకీయ, సామాజిక సాంస్కృతిక ఇలా అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉండాలి. వారికి అవసరమైన సహకారాన్ని అందించాలి. మహిళల పట్ల జరుగుతున్న వివక్షతలు రూపుమాపాలి. సమాజంలో సమానమైన ప్రాతినిధ్యం కల్పించాలి. వారి ఉన్నతికి తోడ్పాటును అందించాలి. సృష్టిలో మహిళకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించాలి. ఆ దిశగా పాలకులు ప్రభుత్వాలు చొరవ చూపాలి. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి మహిళా గర్వంగా చెప్పుకునే స్థాయికి ఎదగాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ మహిళ నీకు వందనం.. అభివందనం.

# ఎన్నికల నిబంధన పై మీడియా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికలలో మీడియాకు కీలకమైన బాధ్యత ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా స్థాయి బ్యూరో జర్నలిస్టులకు స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఎల్ ఈ డి ప్రొజెక్టర్ ద్వారా మీడియా వారికి అవగాహన కల్పించారు.ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాలు కల్పించడమే ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ చెప్పారు. పారదర్శకతతో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా తమ వంతు సహకరించాలన్నారు. ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులకు సమాన అవకాశాలు ఉంటాయని ఆయన వివరించారు. ఏకపక్ష ధోరణి మీడియాకు ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ఎంసీఎంసీ కమిటీ ధ్రువీకరణ పొందిన తర్వాతనే పత్రికలు, చానల్స్ లో యాడ్స్ ప్రచురించాలని సూచించారు. పెయిడ్ న్యూస్ పట్ల పరిశీలన ఉంటుందన్నారు. మీడియాకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, ఇతర బహుమతులను సీజ్ చేసిన వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో పొందు పరుస్తున్నామని అన్నారు. అన్ని వివరాలను పారదర్శకంగా మీడియాకు తెలియపరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హొమ్ ఓటింగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత మీడియాపై ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, ధ్రువీకరణ పత్రాలు పొందిన దివ్యాంగులకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణకు ఆయా కమిటీలలో ఉద్యోగుల నియామకం ఎన్ ఐ సి లో వివరాలను నిక్షిప్తం చేశామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 9 చొప్పున స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్, ఫ్లయింగ్ టీమ్ లను నియమించామన్నారు. సెక్టార్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధన అనుసరించి ఎన్నికల ప్రక్రియ సాగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ చెప్పారు. పోలింగ్ రోజున ధ్రువీకరణ పొందిన మీడియా వారికి మాత్రమే పోలింగ్ కేంద్రాల పరిశీలనకు అనుమతులిస్తామని ఆయన తెలిపారు. నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లో ఉల్లంఘించ రాదన్నారు. ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు, అవకాశాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మీడియాకు సూచించారు. నగదును చెల్లించి వార్తలు రాయించుకునే అంశాలపై ఎం సి ఎం సి కమిటీ నిశితంగా పరిశీలిస్తున్నదన్నారు. కమిటీ అను మతి పొందిన తదుపరి యాడ్స్ ప్రచురణలకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనలపై మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీ పి.మహేష్, ఏపీఎంఐపి పిడి వెంకటరమణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మరింత చేరువుగా ప్రభుత్వ వైద్యం: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం కనిగిరి పట్టణంలోని ఐదవ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫర్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండోదశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు జగనన్న తీసుకొచ్చారని తెలిపారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తే నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 4 అడుగుల ముందుకు వేసి ఫ్యామిలీ డాక్టర్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కమిషనర్ రంగారావు మాట్లాడుతూ పేద ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియదర్శనందా మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ ప్రారంభించడం జరిగిందన్నారు. వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఫణి కుమార్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలను, ఆశా వర్కర్లను, ఏ ఎన్ ఎం లను సన్మానించిన జనవిజ్ఞాన వేదిక



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను సన్మానించిన జన విజ్ఞాన వేదిక ఊరూరా జన విజ్ఞానం, కోట ఝాన్సీ రాణి కళా వేదిక. జనాభాలో సగభాగం కంటే ఎక్కువగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో పాల్గొని ప్రాతినిధ్యం వహించడం ద్వారానే ఆ దేశము అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జనవిజ్ఞాన వేదిక , ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక, ఊరూరా జన విజ్ఞానం, ఘం టసాల చైతన్య వేదిక, కోట ఝాన్సీ రాణి కళా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వెదుళ్ళపల్లి లోని చైతన్య భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి అంగ న్వాడి, ఆశావర్కర్స్ సచివాలయం ఏఎన్ఎమ్ నాయ కులు జె శేష్ కుమారి, కే రాహేలు, పి పోలేరు నాయ కత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళా ఉద్యమం,మహిళా చైతన్యం పెరగాలన్నారు. మహిళలకు ఇంటిలో సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. చదువులతోపాటు ఉద్యోగాలలో కూడా పురుషులతో సమానంగా మహి ళలు ముందంజలో ఉండాలని ఆయన కోరారు. ఈ మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అంగ న్వాడి వర్కర్స్, ఆశా వర్కర్స్ ,సచివాలయం ఏఎన్ఎం తదితర మహిళను కోటా వెంకటేశ్వర రెడ్డి పుష్పగు చ్ఛాలతో సత్కరించి అభినందించారు. ఘంటసాల చైతన్య వేదిక రాష్ట్రస్థాయి సేవలు ఈ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు .కార్యక్రమంలో జె శేషు కుమారి, పీ పోలేరు, పి జ్యోతి, కే రాహేలు, ఆర్ సుమలత ,పి ఆదిశేషమ్మ మిరియాల రమణ ,టి సుభాషిణి ,వెంకటలక్ష్మి సువర్చల కుమారి, సమత జె వి వి నాయకులు అక్షర దీప్తి పాల్గొన్నారు.

## పొగాకు బ్యారన్ దగ్ధం

**- ఐదు లక్షలు ఆస్తి నష్టం**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంకు చెందిన నలదల రఘురా మ య్య చెందిన ఆకు కాలు స్తుండగా ముద్దు గుట్ట ంపై కర్ర జారి పడటంతో పొగాకు బారిని అగ్నికి ఆహుతి అవటంతో ఈ ప్రమాదం సంభవించిందని నిర్వకుడు నలదల రఘురామయ్య వాపోయారు మంట రాగానే టంగుటూరు అగ్నిమాపక సమాచారం కేంద్రంను అందించారు. అప్పటికే వాళ్లు వచ్చేసరికి దానిలో ఉన్న 1300 కర్ర కాళీ బూడిదైనట్టు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తెలిపారు. ఈ విషయాన్ని పొగాకు బోర్డ్ అధికారులకు సమాచారం అందించారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్, మండల ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కెవి జగన్ బాబుల ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న మహిళలకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా సన్మాన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్ మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ కనుక విద్యావంతులైన మహిళలనునిత్యం ఉపయోగించుకునే హ్యాండ్ బ్యాగులను పోతలపాడు గ్రామ కాపురస్తుడు, ఏ వన్ కాంట్రాక్టర్ అయినా గాయం శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయంతో అందరికీ పంపిణీ చేయడం జరిగి ంది. దీంతో ఆయనను ప్రధానోపాధ్యాయులు సుధాకర్, తదితరులు అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కే.ఎర్రయ్య, నరసింహారెడ్డిలు, పలు ఉపాధ్యాయులు ప్రసంగించారు. చిన్న వయసులోనే బ్యాంక్ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందిన హెప్సిబాను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ మౌలాలి, షేక్ నజీర్ అహ్మద్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ వార్షికోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం స్కూల్ వార్షికోత్సవం పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉద యం 10 గంటలకు సరస్వతీ పూజ తదుపరి విద్యా ర్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయ డం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యతోనే ఉపాధి ఉన్నతి సులభం అవుతుందని, కనిపెంచిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను గౌరవించడం మరువ కూడదని విద్యార్థులకు సూచించారు. తదుపరి పదవ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులైన గుత్తి సుబ్బా రావు కుమారులు బాలసుబ్రమణ్యం, బ్రహ్మం కలసి 5వేల రూపాయల విలువచేసే పరీక్షలకిట్ ( ఫ్యాడ్, పెన్సిల్ పెన్ను రబ్బర్ షార్నర్) పదో తరగతి పరీక్ష రాయు విద్యార్థులందరికీ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది లలితా పరమే శ్వరి, వేణుగోపాల్, సిహెచ్ భవానీ దేవి, శ్రీలక్ష్మి, వి.లక్ష్మి నరసింహం, ఎం.శేఖర్ రావు, కె.వి.నారాయణరావు, ఎన్.నాగరాజు, బి.మోహన్ రావు, ఎస్.విజయవర్ధన రాజు, జి.శివ శంకర్, వై రత్నం, పి.చైతన్య, బి.ప్రసన్నాంజనేయులు, కే.నాగే శ్వం రావు, టి.వెంకటేశ్వర్లు, ఎం.డేవిడ్, కె.శారద, యు.సుజాత, కె.సుజాత, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'వైసిపి సిద్ధం' సభను విజయవంతం చేయాలి: దద్దాల



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైసిపి అధిష్టానం ప్రజలకు రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు రాష్ట్రాభివృద్ధిని వివరించి ఎన్నికలకు సమాయత్తం చేయడానికి అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిద్ధం మహాసభను విజయవంతం చేయడానికి వైసీపీశ్రేణులు ప్రతిఒక్కరు సమన్వయంతో కృషిచేసి తరలిరావాలని కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. గురువారం స్థానిక మండలపార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమపాలన అందిస్తూ అర్హత కలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు దళారీ వ్యవస్థ లేకుండా బ్యాంకుఖాతాలలో జమచేసి రాష్ట్రప్రజల మన్ననలు పొందిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి దక్కుతుందని అదేవిధంగా ప్రజలముంగిట అందుబాటులో పాలనకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి ఇంటిదగ్గరే వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి సిద్ధంసభ ద్వారా ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో వైసీపీ మరింత అభివృద్ధి చెంది భారీమెజారిటీ సాధించడానికి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషిచేసి శ్రేణులకు సిద్ధంసభ ద్వారా దిశానిర్దేశం చేస్తారని వైసీపీ శ్రేణులు భారీగాపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పిటిసిలు గుంటక తిరుపతిరెడ్డి, మేకల శ్రీనివాసులుయాదవ్, మండల వైసీపీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మండల జేసియస్ కన్వీనర్ బైరెడ్డితిరుపతిరెడ్డి,వైసీపీ మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్), జిల్లా వైసిపి టియుసి అధ్యక్షుడు మేకల చిన తిరపతయ్య యాదవ్(బాలు), మండల వైసిపి యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైజ్‌లో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములో రైజ్ కృష్ణ సాయి గ్రూప్ అఫ్ ఇన్సిట్యూషన్ నందు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండురోజుల పాటు విద్యార్థినులకు అధ్యాపకులకు పలు కార్యక్రమాలు రాగ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాలల కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎ.చైతన్య రెడ్డి అడ్వకేట్, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, ఎన్.ధనలక్ష్మి అడ్వకేట్, మాజీ ప్రెసిడెంట్ ఆఫ్ ఒంగోలు బార్ అసోసియేషన్, ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, స్పందన ఐడ ఇంటర్నేషనల్ ట్రైనర్ రైజ్ కళాశాలకు విచ్చేసి విద్యార్థినులకు నేటి సమాజములో స్త్రీల పాత్రపై సవివరముగా తెలియచేశారు. అంతేకాకుండా నేడు ప్రతి అంశంలో మహిళలు అంచలంచలుగా ఎదిగి ఆదర్శముగా నిలిచారని తెలియచేశారు. రెండవరోజు కార్యక్రమములో ముఖ్య అతిధిగా రొండ నాగలక్ష్మి ఇసిఓ ప్రేరణ విచ్చేసి మహిళా అధ్యాపకులకు పర్సనల్ లైఫ్, ప్రొఫెషనల్ లైఫ్‌కి అనుసంధానం చేసుకొంటూ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా, ఎలాంటి వత్తిడులకు గురికాకుండా ఎలా జీవించాలి లాంటి అంశాలపై ప్రసంగించారు. అనంతరము రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక రైజ్ కళాశాలలో 10 సంవత్సరాల పాటు మహిళా అధ్యాపకులుగా సేవలు అందించిన వారికీ, ఈ సంవత్సరం డాక్టరేట్ సాధించిన మహిళా అధ్యాపకులను సన్మానించారు. అంతేకాకుండా మహిళా అధ్యాపకులకు ఆటవిడుపు కోసం కొన్ని ఆటలను నిర్వహించి అనంతరం వారికీ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, రాగ కమిటీ కోఆర్డినేటర్స్ సురేఖ, శిరీషా, స్రవంతి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బలరాం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట గ్రామ పంచాయితీ పరిధిలో మంగళవారం చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తిచే జరిగిన అభివృద్ధి పనులలో భాగంగా దేశాయి పేట లో 40 లక్షలరూపాయలతో నూతనంగా నిర్మించిన దేశాయి పేట-1 సచివాలయం,17 లక్షల 50 వేల రూపాయలతో స్మశాన వాటిక చుట్టు నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడలు, దేశాయిపేట పంచాయితీ పరిధిలో 10 కోట్ల 15లక్షల రూపాయలతో ఈ ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ నేను చీరాల నియోజక వర్గంలో గడప గడప కార్యక్రమంలో 90శాతం పూర్తి చేయడం జరిగిందని, అనివార్య కారణాలవల్ల నాకు యాక్సిడెంట్ జరిగి పెండింగ్ లో ఉన్న దేశాయి పేట సచివాలయం 1,3,4లను పూర్తి చేయుటకు నా కాలు సహకరించని కారణంగా మీ అందరిని తక్కువ సమయంలో కలిసి మాట్లాడడానికి ఈ వేదికను ఏర్పరిచామని అన్నారు. చీరాలలో అభివృద్ధి చేయటంలో ఎక్కడ తగ్గకుండా చేయడం జరుగుతుందని నవరత్నాల్లో భాగంగా అందరికీ అభివృద్ధి ఫలాలు అందించుటకు మా వంతు కృషి చేశామని మీ అందరికీ అభివృద్ధి ఫలాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. అందనివారు ముందుకు వచ్చి నిర్భయంగా చెప్పవచ్చని సభాముఖంగా తెలిపారు. దేశాయిపేటలో గత పాలనలో కంటే విభిన్నంగా మరింత అభివృద్ధి అనగా.. సుమారు 10 కోట్ల 15 లక్షల 55000 అభివృద్ధి పనులు జరిగాయి. గతంలో మేము తెలుగుదేశం తరుపున పోటీ చేసినప్పుడు మెజారిటీతో మా గెలుపుకు సహకరించారని, అలాగే పార్టీలకు అతీతంగా మీరు ఇప్పుడు రాబోవు ఎన్నికలలో మేము దేశాయిపేట లో అభివృద్ధి చేసినట్లుగా మీరు నమ్మితే, నా గెలుపుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రూతుమ్మ,పంచాయితీ రాజ్ డిఇ శేషయ్య, ఆర్ డబ్ల్యూ ఎస్ఎఇ రామ్ కుమార్, పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు,సర్పంచ్ కందేటి రమణ,ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, జేసీఎస్ మండల ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, ఆవుల అశోక్, ఆర్‌బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు సీత మహాలక్ష్మి, ఉపాధ్యక్షులు అందే కృష్ణ, జంగిలి రామారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్పు బాలే, కట్టా గంగయ్య, చల్లా జనార్దన్ రావు, కర్ణ లక్షరావు, ఫృధ్వి, చంద్రమోహన్, బొల్లాపల్లి బెంజీమన్, ఆవుల కొండలు, షేక్ ఖాదర్, షేక్ కజ్జీ, వేటగిరి సంజీవరావు, కర్ణ ప్రసాద్, కట్టా జార్జ్ సామ్యేల్, షేక్ ఖాదర్, దంతం హనుమంతు, బండికళ్ళ నరేష్, జమ్మి ప్రసాద్ రెడ్డి,శ్రీరామ్ మూర్తి, షేక్ హాలీ, షేక్ సాలేహ, బుద్ది రవి, ఏపీఎం శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తిని గుర్తించిన దేశాలు మాత్రమే ముందంజలో ఉన్నాయి : డా. డి. ప్రమీల రాణి



బాపట్ల, మేజర్‌న్యూస్: 20 వ శతాబ్దంలో ఉత్తర అమెరికా మరియు ఐరోపాలో మహిళా కార్మిక ఉద్యమాల నుండి ఉద్భవించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నేడు ప్రపంచమంతా ఒక పండుగలా జరుపుకోవడం మహిళలు సాధించిన విజయమని అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ డా. డి. ప్రమీల రాణి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళా హక్కులను సాధించటంలో స్త్రీ పాత్ర గణనీయమని, ఇది శతాబ్దాల పోరాట ఫలితమని, ఈ ఉద్యమం ద్వారా స్త్రీ శక్తి విశ్వమంతా విజయ పతాకాలను ఎగురవేసిందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు ఇతర అన్ని రంగాలలోను అత్యున్నత శిఖరాలను అందుకొన్న మహిళల గురించి సమాజానికి తెలియజేయడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మహిళను గౌరవించిన చోటున మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ప్రపంచ దేశాల్లో 128 వ స్థానంలో ఉన్న భారతదేశం అగ్రగామి దేశంగా వెలుగొందాలంటే స్త్రీ శక్తిని సద్విని యోగం చేసుకోవలసిన బాధ్యత నేటి సమాజానికి, మహిళా శక్తిని గుర్తించిన దేశాలు మాత్రమే ముందంజలో ఉన్నాయన్న వాస్తవాన్ని మరువరాదన్నారు.సభకు అధ్యక్షత వహించిన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ మూర్తి ఉంటుందన్న వాస్తవాన్ని గ్రహించాలని, మన పూర్వీకులు కూడా మహిళలను గౌరవించారని, లింగ సమానత్వం, పునరుత్పత్తి హక్కులు మరియు గృహ హింస వంటి సామాజిక సమస్యలపై అలుపెరుగకుండా పోరాటం సాగించి, నేడు అన్ని రంగాల్లోనూ పురుషుడితో సమా నంగా మహిళలు రాణిస్తున్నారన్నారు.ఏళ్ళ తరబడి లింగ వివక్షతకు గురైనా గృహ హింస చట్టాన్ని సాధించ గలిగారన్నారు. బలవంతపు కట్టుబాట్లను తెంచుకుని బాహ్య ప్రపంచంలోకి అడుగుపెట్టి, విద్య, క్రీడలు, రాజకీయాలు, సామాజిక సేవ వ్యాపార రంగాల్లో పురుషులతో పోటీపడుతున్నారని, పరిశ్రమల ను సైతం స్థాపించి ఉత్తమ పారిశ్రామికవేత్తలుగా రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, లెటర్ రైటింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు మరియు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఫర్ శక్తి వన్ స్టాప్ సెంటర్ జ్యోతి సుప్రియ, డాక్టర్ చాపల శాంతకుమారి, డాక్టర్ నూనె అంకమ్మరావు, డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, ప్రముఖ రచయిత శ్రీ అరణ్య కృష్ణ, నర సం జిల్లా అధ్యక్షురాలు మున్నంగి రాజకుమారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మహిళలు సాధించిన పురోభివృద్ధిని గురించి తమ సందేశాలలో పేర్కొన్నారు. ముఖ్య అతిథి శ్రీమతి జ్యోతి సుప్రియ మాట్లాడుతూ తమ హక్కులను పోరాడి సాధించుకున్న మహిళలు సాధించలేని విజయాలు,అసాధ్యమైన విషయాలు లేవని ఈ సంవత్సరపు మహిళా దినోత్సవ నినాదమైన ఇన్స్పైర్ ఇన్‌క్లూజన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట మహిళలైన డాక్టర్ మండువ కమల, నారాయణ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ కొల్లాసౌజన్య, వర్ధమాన గాయని కె. శైలజలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపిపి నరసమ్మ, నరసం జిల్లా ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి, సమితి కోశాధికారిబీరం అరుణ, శాంతి ప్రియ, సింగర్ రాజేష్, చెరుకూరి లక్ష్మి, బోనుదుర్గ అన్నమనేని అంజమ్మ, లక్కవరపు అరుణ, తదితరులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పిల్లలు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలు నేరవేర్చాలి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంస్థ డైరెక్టర్ బి.పద్మావతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు నిరంతరం కష్టపడుతూ పిల్లల అభివృద్ధి కోసం కలలు కంటూ ఉంటారని వారి యొక్క ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత విద్యార్థులైన మీ పైన ఉందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంస్థ డైరెక్టర్ బి.పద్మావతి కోరారు. గురువారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని జి.కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో తమ విజిట్లో భాగంగా పిల్లలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.తప్పని సరిగా ప్రతి ఒక్కరు మధ్యాహ్న భోజనం తినాలని వారు కోరారు. పౌష్టికాహారం ఆవశ్యకతను పిల్లలకు తెలియజేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నవి కావున వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల విద్యాశాఖ అధికారి పి. సరస్వతి సూచనలు ఇచ్చారు. తప్పనిసరిగా జాగ్రత్తగా పరీక్షలు రాసి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని మీరు ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. అనంతరం పిల్లలందరికీ గల హక్కులను తెలియజేస్తూ వారికి ఏ అవసరమైన ఎట్లాంటి పరిస్థితుల్లో అయినా నాకు తెలియపరచవలసింది అని పద్మావతి పిల్లలను కోరారు.

## రెండేళ్ళయినా ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో రిలీఫ్ ఇవ్వరా...? : నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఎస్సీ ఎస్టీల హత్యలు జరిగి రెండేళ్ళు అవుతున్నా రిలీఫ్ ఇవ్వరా అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను ప్రశ్నించారు. నాగేంద్ర గురువారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలెక్టరేట్లో కలిశారు. ఎస్సీ కులానికి చెందిన చింతకుంట్ల జీవన్, కోడూరు శాంతి హత్యలు జరిగే రెండేళ్లు దాటిందని, కోటా పేరయ్య బలవన్మరణం చెంది ఆరేళ్లు దాటిందని, అయినా ఈ కేసుల్లో ఇంతవరకు బాధితులకు రిలీఫ్ మంజూరు చేయలేదన్నారు. హత్యల్లో, బలవన్మరణంతో కుటుంబ పెద్దని, కుటుంబ సభ్యుడ్ని కోల్పోయిన ఎస్సీ ఎస్టీలకు బతుకు తెరువు కోసం ప్రభుత్వం 90 రోజుల్లో రిలీఫ్ ఎంప్లాయిమెంట్, పెన్షన్ ఇవ్వాలని చట్టం చేసిందన్నారు. అయితే ప్రకాశం జిల్లాలో, సంవత్సరాలు గడుస్తున్నాయే గాని, రిలీఫ్ ఫైళ్ళు పరిష్కారం కావడం లేదన్నారు. నిన్నటి దాకా నిధులు లేవని రిలీఫ్ ఇవ్వలేకపోతున్నామని చెప్పారని, నేడు కోటి రూపాయలు బడ్జెట్ వచ్చినా కూడా ఒక్క బాధితుడికి కూడా రిలీఫ్ ఇవ్వలేదన్నారు. రిలీఫ్ పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని, కోటి రూపాయల నిధులను బాధితులకు ఇవ్వాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో రెండేళ్ల క్రితం ఒంగోలులో హత్యకు గురైన కోడూరు శాంతి కుమారుడు అక్క యశోద, డప్పు కళాకారుల రాష్ట్ర నాయకులు జెండ్రాజుపల్లి ఆంజనేయులు ఉన్నారు.

## యువత స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి : రాయపాటి జగదీష్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని బిఏకేఆర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థి యువత ఓటర్ల చైతన్య వేదిక సదస్సులు కరపత్రాలను విడుదల చేశారు. ప్రకాశం జిల్లాలో యువత విద్యార్థి ఓటుకు నోటు కాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకొని, ప్రకాశం జిల్లా అభివృద్ధి పథంలో నడిపించే విధంగా జిల్లాలో ఉన్న విద్యార్థి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు పెట్లూరు కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ నరసాపురం శ్రీకృష్ణ, ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, లోకేష్, శ్రీనివాస్, స్టీఫెన్, అశోక్, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశైల మల్లన్న తలపాగా గ్రామోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పండుగ సందర్భంగా మంగళవారం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత పునుగు రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవాంగ శివ స్వాములు అత్యంత నియమ నిష్ఠంతో ఆచార సాంప్రదాయాలతో శ్రీశైల మల్లన్న తలపాగా గత 4 రోజులు నుండి శివ మాల దీక్షలో ఉండి చేతి మగ్గం మీద తయారు చేసిన చేనేత వస్త్రం బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవాల మనో బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో దేవాంగపురి పంచాయితీ హస్తినాపురం గ్రామస్తులు శ్రీ పృథ్వి వెంకటేశ్వర్లు వారి కుమారులు వెంకట సుబ్బారావు ఆశీస్సులతో ఈ తలపాగా తయారు చేయడం జరిగినది. దానిలో భాగముగా ఈ రోజున దేవాంగ ప్రముఖులు సత్రం మల్లేశ్వర రావు శ్రీశైలం ఉమా రామలింగేశ్వర దేవాంగ సత్రం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షులు డాక్టర్ సజ్జా హేమలత, వేటపాలెం జడ్పిటిసి మరియు బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు బండ్ల తిరుమలా దేవి, నీలకంఠాపురం అనాధ వృద్ధాశ్రమాలయం కన్వీనర్ గుత్తి విశ్వేశ్వర రావు, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ పండ్ల బాబు, అధ్యక్షులు కుర్మా రాహుల్, జి.ప్రధాన కార్యదర్శి అరుణ్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బుసం శ్రీనివాసరావు, కన్వీనర్ గుంటూరు బ్రహ్మం, మాజీ ఎంపీటీసీ పెరిసెట్ల పద్మజ, సభ్యులు గుత్తి దేవకి నందన్ రావు కర్ణ పోలయ్య పాల్గొన్నారు. గ్రామోత్సవంలో కర్ర సాధనము, బాక్సింగ్, శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దండకం, కోలాట సమాజం వారిచే కోలాటం మరియు బాణాచాంచాకాల్పులతో గ్రామ వీధుల్లో శ్రీశైల మల్లన్న తలపాక కార్యక్రమం కనులు విందుగా జరిగినది. తదుపరి 5వేల మంది భక్తులకు శివాలయం వద్ద అన్న సంతర్పణ కార్యక్రమం కమిటీ వారితో ఏర్పాటు చేశారు.

## కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ ఉత్తర్వులు విడుదల హర్షం : వినుకొండ రాజారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ :కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ ఉత్తర్వులు విడుదలపై ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు వినుకొండ రాజారావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్ద ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్, పారా మెడికల్ సిబ్బంది స్త్రీ, పురుష ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్షీషియన్లు, ఫార్మసిస్టులు తదితర క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ నేడు 7.3.2024 న జిఓఎంఎస్ నెం.30, జిఓఎంఎస్ నెం 31 ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చా నాగరాజు, ఉపాధ్యక్షులు యం.డి.హాజీరా బేగం,కె.పద్మ, డాక్టర్ సిద్దార్థ, యస్.హేమలత హర్షం ప్రకటించారు. ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుచున్నాము. అదేవిధంగా కొన్ని చిన్న చిన్న కారణంల చేత మొదటి విడతగా నేడు ఇచ్చిన జాబితాలలో లేని వారిని కూడా సత్వరమే రెగ్యులర్ చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ (ఎపి జెస్సీ)డిమాండ్ చేస్తుంది. కాంట్రాక్ట్



పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తనదైనశైలిలో తీసుకు వెళ్లామని, అంతిమ ఫలితంగా కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బంది నేడు రెగ్యులర్‌అయ్యారు. మిగిలిన కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయుటకు ప్రభుత్వ పెద్దలు మరియు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు కృషి చేసిఆదేశాలు ఇప్పించాలని, గత ఎన్నికల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు అందరిని రెగ్యులర్ చేయాలని ఈ లోపు అన్ని క్యాడర్ ఉద్యోగులకు100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు పూర్వ విద్యార్థులు. ఉప్పుగుండూరు అంబేద్కర్ నగర్ కు చెందిన తెలగతోటి ఆనందరావు పక్షవాతానికి గురై వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. విషయం తెలుసుకున్న ఆనందరావుతో కలిసి చదివిన 1988- 89 పదో తరగతి పూర్వ విద్యార్థులు 70 వేల రూపాయలను గురువారం ఆనందరావుకు అందజేశారు. కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త తెలగతోటి శామ్యూల్, పక్కెల వజ్రం బాబు, జెట్టి సురేష్, కొండా శ్రీనివాసరావు, కొమ్మలపాటి సురేష్ బాబు, ఇస్మాయిల్, దీవి అనంతబాబు పావులూరు సుబ్బారావు, కొండ్రు దాసు, కొండ్రు ఆశీర్వాదం,తదితరులు పాల్గొన్నారు.